కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 29 జనవరి 2026 | 16 పేజీలు



# మొదలైన నామినేషన్ల జాతర

## మొదటిరోజు 80నామినేషన్లు



2లో

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థుల మొదటి అడుగు మొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటి ఫికేషన్ మేరకు బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. కరీంనగర్ నగరపాలక సంస్థలో మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ జిల్లా కలెక్టర్,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని మొత్తం 66 డివిజన్లకు సంబంధించి 33 నామినేషన్ కౌంటర్లలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నామినేషన్ల ను స్వీకరించి, ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టి పోల్ వెబ్ సైట్ లో వివరా లను పొందుపరిచారు.

### పెద్దపల్లి పుర రాజకీయం | ఉత్కంఠ రేపుతున్న బిఫారాల సస్పెన్స్

# అయోమయం



- నాయకుల నడక.. నామినేషన్ల తడక...
- గుండెల్లో గుబులు రేపుతున్న జాప్యాలు
- టికెట్ల వేట.. తిరుగుబాటు బాట
- గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట
- అంతిమ ఘడియల్లో అభ్యర్థుల ఖరారు




16లో

## పెద్దపల్లిలో మున్సిపల్ వేడుక గుమ్మం దాటని బిఫారాలు..

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన పెద్దపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల రాజకీయం క్లైమాక్స్ కు చేరుకుంది. 36 వార్డుల పరిధిలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు వ్యూహా లకు పదును పెడుతుండగా, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మాత్రం సస్పెన్స్ థ్రిల్లరను తలపిస్తోంది. నామినేషన్లకు మరో రెండు రోజులు గడువుండగా పార్టీలు తమ పూర్తిస్థాయి జాబితాలను ప్రకటించకపోవడంతో ఆశావహుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా పట్టరపాలక సంఘుల ఎన్నికలకు7ఎన్నికల నోటిఫికేషన్ వెలు వాడడంతో కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావాహులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు గత 20 రోజుల నుండి ముమ్మరంగా ప్రచారాలు చేస్తూ ఓటర్లను మచ్చుక చేసుకోవడానికి అనేకల కాలుగా హామీలు ఇస్తూ వారి వారి గెలుపు్ట కోసం సర్వ విదాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టినారు. చాలా నామినేషన్ ప్రక్రియ మొదలు కావడంతో బుధవారం మొదటి రోజున జగిత్యాల జిల్లాలో 61 మంది నామినేషన్లు వేయగా 64 నామినేషన్లు అధికారులు స్వీకరించారు.

# మున్సిపల్ పోరుకు సిద్ధం



2లో



- ప్రధాన పార్టీల్లో మొదలైన అలజడి
- ప్రతి వార్డులో 3నుండి 5 అభ్యర్థుల పోటీ
- ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల కై వేట
- మొదలైన నామినేషన్ల స్వీకరణ
- జిల్లాలో మొదటి రోజు 64 నామినేషన్లు
- జిల్లాలో 5 మున్సిపాలిటీలు 136 వార్డులు
- 379 పోలింగ్ కేంద్రాలు జిల్లాలో
- 2,31 627 మంది ఓటర్లు

# ఆశావహులతో మంత్రుల ముఖాముఖి

### కార్యకర్తలకు న్యాయం చేయడమే లక్ష్యం

### సమన్వయంతో ముందుకు పోదాం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: సమన్వయంతో ముందుకు సాగి, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ, సహకార, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంయుక్తంగా ప్రకటించారు. బుధవారం కరీంనగర్ రాంనగర్ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ టికెట్ ఆశావహులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు.

# ఆశావహులతో మంత్రుల ముఖాముఖి

## కార్యకర్తలకు న్యాయం చేయడమే లక్ష్యం

## సమన్వయంతో ముందుకు పోదాం

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** సమన్వయంతో ముందుకు సాగి, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ, సహకార, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంయుక్తంగా ప్రకటించారు. బుధవారం కరీంనగర్ రాంనగర్ ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ టికెట్ ఆశావహులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇప్పటికే పలుమార్లు సర్వే చేయించడం జరిగిందన్నారు. కార్యకర్తలు అందరిని సమన్వయం చేయాలనే ధోరణితో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గెలిచే అభ్యర్థిని ని ఎంపిక చేసే ప్రక్రియలో తామంతా ఒకే మాట మీద ఉంటామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలన పై ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోటీ చేసే ఆశావహులు వార్డుల్లో తిరుగుతూ పార్టీని



బలోపేతం చేయాలని, టికెట్ ఎవరికి వచ్చిన, అందరూ కలిసి సమన్వయం చేసుకుంటూ గెలుపు సాధించాలని సూచించారు. సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆశావహుల పేర్లు అందరివీ పరిగణలోకి తీసుకోబడతాయని అన్నారు. గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ గెలవడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. మానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి ఎస్ సి సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరుకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

అందులో అందులో జగిత్యాల మున్సిపాలిటీ లో 21 నామినేషన్లు ధర్మపురి మున్సిపాలిటీలో 9 నామినేషన్లు కోరుట్ల మున్సిపాలిటీలో 7 నామినేషన్లు మెట్పల్లి మున్సిపాలిటీలు 15 నామినేషన్లు రాయికల్ మున్సిపాలిటీలో 9 నామినేషన్లు అధికారులు స్వీకరించారు ఇందులో బిజెపి 19 నామినేషన్లు కాంగ్రెస్ 29 నామినేషన్లు టిఆర్ఎస్కు 12 నామినేషన్లు ఇండిపెండెంట్లు 5 నామినేషన్లు పడ్డాయి కొందరు అభ్యర్థులు మంచి రోజు చూపెట్టుకొని ఒకటి నుండి మూడు చెట్ల వరకు వేస్తున్నారు ఇంకా రెండు రోజులు నామినేషన్లకు సమయం ఉండడంతో అత్యధిక నామినేషన్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలు ఉన్నాయి. జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఉన్నాయి. కాగా జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ధర్మపురి ముని స్పాట్లో 15 వార్డులు రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా మొత్తం 136 వార్డులు ఉన్నాయి. కాగా ఈ ఎన్నికలకు 379 మంది అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో ఎన్నికల నామినేషన్ కేంద్రాలు జగిత్యాల మున్సిపాలిటీలో 17,రాయికల్ మున్సిపల్లో 4 ధర్మపురి మున్సిపాలిటీలో 5 , కోరుట్ల మున్సిపాలిటీలో 11 మెట్పల్లి మున్సిపాలిటీలో 9 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలు జగిత్యాల 149 రాయికల్ 24 ధర్మపురి 29, కోరుట్ల 27, మెట్పల్లి 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా జగిత్యాల జిల్లాలో 2,31627 మంది ఓటర్లు ఉన్నారు. అందులో జగిత్యాల 94800 ,ధర్మపురి 14037, రాయికల్ 13084, కోరుట్ల 63057, మెట్పల్లి 46201 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మున్సిపల్ ఎన్నికల పోటీ చేసే ఆశావాహులు తమ తమ వార్డులలో గత 20 రోజుల నుండి సన్నాక సమావేశాలు ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు కుల సంఘాలకు పలు అనేక రకాల హామీలు ఇస్తున్నారు. వార్డులలో ప్రధాన పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ బిజెపిపార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండడంతో పాటు ఒక్కొక్క వార్డులో సిద్ధంగా ఉండగా అభ్యర్థులు ఎంపిక చాలా ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ బిజెపి ప్రధాన పార్టీలలో ఒక్కొక్క వార్డులో 3నుండి 6 మంది పోటీ చేయడానికి కౌన్సిలర్ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. ఒక్కొక్కరు సుమారుగా 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఖర్చు చేయడానికి కూడా వెనకంజ వేయమని పేర్కొంటున్నారు. గత 20 రోజుల నుండి కౌన్సిలర్గా పోటీ చేసే అభ్యర్థులు వాడవాడల్లో తిరుగుతూ ఇంటింటికి చెప్పుతూ మేము పోటీ చేస్తున్నామని నాకు ఈసారి ఓటు వేయాలని ప్రచారాలు మొదలు పెట్టినారు. మహిళా సంఘాలను కుల సంఘాలను మచ్చుగా చేసుకొని వారికి సంఘ భవనాలను కట్టిస్తానని రోడ్డు డ్రైనేజీలు విద్యుత్ దీపాలు ఎలాంటి లాభాలు లేకుండా పనులు చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రతిరోజు పరిస్థితి ఏలాంటి సమస్యలు లేకుండా ఒకవేళ ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించే బాధ్యత నాని హామీలు ఇస్తున్నారు.. ఏదేమైనా మున్సిపల్ పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు డబ్బుతోనే కాకుండా మంచితనంతో ఉన్నామని అనేక రోజులుగా వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలు మాకు ఓటు వేసి ఆశీర్వదిస్తారని ఎవరికి వారు ఊహించుకుంటున్నారు. కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఒకరికొకరు చెప్పుకుంటూ తము గే లుస్తామనువ్యూహాలు పన్నుతో ఒకరి అంటే ఒకరు ఎత్తులు వేసుకుంటూ ప్రచారం చేస్తూ మద్యం పంపిణీ తో పాటు విందులు కూడా ఏర్పాటు చేసి గెలుపే లక్ష్యంగా సర్వవిధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టినారు.

# పేరుకే కిరాణం... అమ్మేది మద్యం

## బార్లను తలపిస్తున్న పర్మిట్ రూం లు

## పట్టించుకోని ఏక్సైజ్ అధికారులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాలలో పేరుకే కిరాణం లోపల అంతా మందు బాటిల్లతో నిండి ఉంటాయి మద్యం వ్యాపారు లు నిబంధనలు పాటించకున్న ఎక్సైజ్ అధికారులు పట్టించు కోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి డిసెంబర్ లో మద్యం దుకాణాలు ప్రారంభం కాగా అమ్మకాలను బట్టి రేట్లు పిక్స్ చేసినట్లు సమాచారం ప్రతిమద్యం దుకాణాల నుంచి 30 వేల రూపాయలు చొప్పున గుడ్ విల్ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి మామూలు విస్తున్న మద్యం వ్యాపారులు యదేచ్ఛగా బెల్టు షాపులునిర్వహిస్తున్నార మండలంలో ప్రభుత్వ అనుమతితో 3 మద్యం దుకాణాలు ఉన్నాయి మండల కేంద్రంలో 2 పెగడపల్లి లో 1 ఉన్నాయి గ వీటి పరిధిలో ప్రతి గ్రామంలో పేరుకే కిరాణా దుకాణం నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం అమ్మకాలు రాత్రి పగలు తేడా లేకుండా నిర్వహిస్తున్నారు. మహిళలు నిత్యవసర వస్తువుల కోసం కిరాణా దుకాణం వెళ్లాలంటే జంకుతున్నారు ఒక్కొక్క గ్రామంలోని కిరాణం దుకాణాల్లో 5 నుండి 10 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి వీటిలో ఫుల్ బాటిల్ 40 రూపాయలు బీరు 30 రూపాయలు ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్ముతున్నారు ఉదయం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతూనే ఉన్నాయి మద్యం దుకాణాలలో ఏర్పాటుచేసిన అనాధికార సిటింగ్ కేంద్రాలు బార్లను తలపిస్తున్నాయి ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు మండలంలో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు అనుకుంటున్నారు మద్యం దుకాణాల నుంచి ఎక్సైజ్ శాఖ అధికారులు మామూలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఒక్కొక్క మద్యం దుకాణం నుంచి నెల నెల పిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి ఒకవేళ వినకపోతే దాడులు చేసి కేసులు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిసింది ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ సిఐని ఫోన్ ద్వారా వివరణ కోరగా ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకుంటామని పర్మిట్ రూముల్లో ఆక్రమ సిట్టింగ్ నిర్వహిస్తే చట్టపరేమైన చర్యలు తీసుకుంటామన్నారు








# మొదలైన నామినేషన్ల జాతర

## మొదటిరోజు 80నామినేషన్ ఆగమాగం

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థుల మొదటి అడుగు మొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటి ఫికేషన్ మేరకు బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. కరీంనగర్ నగరపాలక సంస్థలో మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ జిల్లా కలెక్టర్,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని మొత్తం 66 డివిజన్లకు సంబంధించి 33 నామినేషన్ కౌంటర్లలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నామినేషన్ల ను స్వీకరించి, ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టి పోల్ వెబ్ సైట్ లో వివరాలను పొందుపరిచారు. అయితే ఎక్కువ శాతం బీజేపీ పార్టీ తరుపున టిక్కెట్ ఆశించిన ఆశావహులు మొదటి రోజు నామినేషన్లు ఎన్నికల అధికారికి సమర్పించారు. మొత్తం మొదటి రోజు 66 డివిజన్లకు కలిపి 76 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 80 నామినేషన్లు వచ్చాయి.

### పూర్తిస్థాయి ఏర్పాట్లు:

ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి కార్పొరేషన్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్టు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి మొదటి రోజు సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీస్ బంధోబస్తు మధ్య డివిజన్ల వారిగా పోటీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు. నామినేషన్ల దాఖలు చేసే అభ్యర్థులు నో డ్యూ సర్టిఫికేట్ ను కళాభారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా పొందాలన్నారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు, ఇతర పన్నులు మ్యాన్యువల్ గా కానీ, ఆన్ లైన్లో కాని, డివైస్ ద్వారా చెల్లించిన రిసిప్ట్‌ను కౌంటర్‌లో చూపించి నో డ్యూ సర్టిఫికేట్ పొందాలన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం నామినేషన్ ధాఖలు చేసే అభ్యర్థి కొత్త బ్యాంక్ అకౌంట్ ఖాతాను తెరిచి, నామినేషన్ సెట్టుతో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలిపారు.

### అనుమతులు ప్రత్యేకం:

పోటి చేసే అభ్యర్థులు ప్రచార రథాలు,ఇతర వాహానాల వినియోగం కోసం పోలిస్ శాఖ వద్ద ఎన్ ఓసి పొంది, ఎంసీసీ, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రచార ర్యాలీలు, రోడ్ షోలు, పబ్లిక్ మీటింగ్ లు, స్టార్ కంపేనర్స్ తో ప్రచారం కోసం పోలీస్ శాఖ ఎన్ ఓ సి పొంది ఎంసీసీ టౌన్ ప్లానింగ్ విబాగంలో దరఖాస్తు చేస్కోని అనుమతి పొందాలన్నారు.

### నామినేషన్ ఆగమాగం:

ఆప్ పార్టీ 1, బిఎస్పి 1, బీజేపీ 32, సిపిఐ ఎం 0, ఐఎన్ సి 25, ఏఐఎంఐఎం 3, బిఆర్ఎస్ 13, టిడిపి 0, వైఎస్ ఆర్ సి 0, టీజీఎస్ఈసి 1, ఇండిపెండెంట్ అభ్యర్థులు 4గురు నామినేషన్లు వేయగా 76 మంది అభ్యర్థులకు గాను మొత్తం 80 నామినేషన్లు వచ్చినట్టు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. ఎన్నికల సంఘం హడావిడిగా నోటిఫికేషన్ విడుదల చేయడం, నామినేషన్లకు సమయం తక్కువ ఉండడంతో నూతన అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నట్టు తెలుస్తోంది. ఇంటి పన్ను, నల్లా పన్ను చెల్లింపులకు సంబంధించిన నో డ్యూ సర్టిఫికెట్‌ల కోసం అభ్యర్థులు హడావిడిగా తిరగడం మొదటి రోజు నామినేషన్‌ల ప్రక్రియలో విశేషం.



# హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను కార్పొరేషన్ ఎన్నికల్లో నిలదీయాలి

### -అధికార పార్టీకి ఎన్నికల కోడ్ వర్తించదా?
### -మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ అభయహస్తం కార్డు పేరిట ఇంటింటికీ తిరిగి సంతకాలు చేయించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, విద్యార్థినులకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, ఉచిత విద్య, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని తెలిపారు. రాజీవ్ యువకిరణాల పేరిట పలుమార్లు దరఖాస్తులు తీసుకుని



ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను మాత్రమే తొలగించారని, కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఎన్నికల కోడ్ వర్తించదా అని నిలదీశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పార్టీ సర్వేలు, సమన్వయ కమిటీలే ఎంపిక చేస్తాయని తెలిపారు. సోషల్ మీడియాలో టికెట్ వచ్చిందంటూ జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని పార్టీ శ్రేణులకు సూచించారు. రామగుండం మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయరెడ్డి, నడిపెల్లి అభిషేక్‌రావు, గోపు అయిలయ్య యాదవ్, నారాయణదాసు, మారుతి చింటూ, శాంతలక్ష్మి, ఆవునూరి వెంకటేష్, బచ్చాల రాములు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖపై డీఎంహెచ్ఓ సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సూపర్వైజర్లతో డీఎంహెచ్ ఓ డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు 'స్పర్శ్ లెప్రసీ అవేర్నెస్' క్యాంపెయిన్ నిర్వహించి, కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని గ్రామాలను 'జీరో టీబీ' గ్రామాలుగా మార్చాలని, టీబీ రోగులకు నెలకు రూ. 1000 చొప్పున ఆర్థిక సాయం, ఉచిత మందులు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. బీపీ, షుగర్ రోగులకు



మార్చి 2026 నాటికి నాలుగో విడత స్క్రీనింగ్ పూర్తి చేయాలని, క్యాన్సర్ బాధితులు రామగుండం జనరల్ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి.వాణిశ్రీ, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, సిహెచఓలు, పీహెచఎన్‌లు పాల్గొన్నారు.

## జిపి ప్రహరీ గోడ పనులను ప్రారంభించిన సర్పంచ్ సతీష్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో బాగంగా బుధవారం గ్రామపంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నుండి 4 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ తోపాటు పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి జిపి నిధులు 4 లక్షలు నిధులు కేటాయించి పనులు ప్రారంభించామని అలాగే గ్రామ పంచాయతీ వద్దకు వచ్చే గ్రామ ప్రజల కోసం గ్రామపంచాయతీ వద్ద మరుగుదొడ్డి నిర్మాణం పనులను త్వరలో ప్రారంభిస్తామని సర్పంచ్ సతీష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి, పంచాయతీ రాజ్ తిని సచిన్, ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, వార్డ్ సభ్యులు అప్పని తిరుపతి, గొర్ల శ్రీనివాస్, రాచర్ల అశోక్, కొంద్ర లక్ష్మణ్, దూలం సదానందం, చింతం తిరుపతి, ముద్దసాని కిరణ్ తో పాటు బుద్దె రవీందర్, చింతం కుమారస్వామి, పెన్నడ ఓదెలు చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కి వ్యక్తి హల్చల్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. సెల్ టవర్ ఎక్కిన వ్యక్తి గ్రామానికి చెందిన వడ్ల లచ్చయ్య గా గుర్తించారు. ఇతను ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ గా గతంలో బాధ్యతలు నిర్వర్తించాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ వాదిగా పనిచేస్తున్నాడు. సెల్ టవర్ ఎక్కడానికి రాజకీయ కారణాలతో పాటు వ్యక్తిగత కారణాలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లచ్చయ్యను క్షేమంగా కిందికి దించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పోచమ్మ గుట్టపై ఆధ్యాత్మిక వైభవం

### గద్దెలపైకి కొలువుదీరిన సారలమ్మ భక్తుల మొక్కులు.
### అబ్బాపూర్, తేలుకుంటలో వెల్లువెత్తిన భక్తజనం
### కోయ పూజారుల ఆచారాలతో సాగిన అమ్మవారి ఆగమనం



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం అబ్బాపూర్, తేలుకుంట పరిధిలోని పోచమ్మ గుట్ట ఆధ్యాత్మిక కోలాహలంతో మారుమోగింది. కోయ పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో సారలమ్మ తల్లిని గద్దెపైకి తీసుకురావడంతో ఈ ప్రాంతమంతా మేడారం జాతరను తలపించేలా జనసంద్రమైంది. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారిని ప్రతిష్ఠించగా, భక్తులు క్యూలైన్లలో నిలబడి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలతో పాటు తమ నిలువెత్తు ఖిబంగారాన్నిఖి (బెల్లం) మొక్కులుగా సమర్పించుకుని పునీతులయ్యారు. ఈ వేడుకలో అబ్బాపూర్ కమిటీ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, తేలుకుంట చైర్మన్ తొంటి బుచ్చయ్య నేతృత్వంలో సభ్యులు మల్లారెడ్డి, చంద్రయ్య, ధర్మయ్య, మల్లేశం గౌడ్, రాజేశం, వెంకయ్య, నరసయ్య, చొప్పరి శేఖర్, కోడూరి వీరయ్య, లక్ష్మీపతి, నారాయణ తదితర ప్రముఖులు, అధికారులు అలాగే గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించగా, అడవి తల్లుల ఆశీస్సుల కోసం తరలివచ్చిన జనంతో పోచమ్మ గుట్ట ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతున్నది.

## పక్క భవన నిర్మాణల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని వినతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో వివో, గ్రంథాలయం అంగన్వాడి కేంద్రాలకు, ఇతర పక్క భవన నిర్మాణాల కోసం కల్వచర్ల గ్రామంలోని ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. బుధవారం రామగిరి మండల తహశీల్దార్ సుమన్‌కు సర్పంచ్ వినతిపత్రం అందజేశారు.

## నేరాలు-దారుణాలు

## నాడు తల్లి..నేడు తండ్రి మృతి

### -అనాథలైన కుమార్తెలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మండలంలోని ఇదిలాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద అక్కల సదయ్య (35) అనారోగ్యం గురై బుధవారం మృతి మృతి చెందాడు. మరణించిన వ్యక్తికి అంత్యక్రియల గాను గ్రామస్తులు ముందుకు వచ్చి విరాళాలతో నిర్వహించారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అక్కల సదయ్య శ్యామల దంపతులకు ముగ్గురు కూతుళ్లు సదయ్య ఇదే గ్రామంలో బర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు భార్య శ్యామల కూలి పని చేసేది తీవ్ర అనారోగ్యానికి గురైన శ్యామల సెప్టెంబర్ 12 2022న అనారోగ్యం పాడిన పడి మృతి చెందింది అప్పటినుండి కుమార్తెలను సదయ్య పోషించేవాడు భార్యపై మనోవేదనతో పాటు కుటుంబాన్ని ఎలా పోషించాలని బాధపడుతుండేవాడు. గత నెల రోజుల క్రితం సదయ్య తీవ్ర అనారోగ్యానికి గురైయ్యాడు కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించగా మాయరోగం వచ్చిందనివైద్యులుచెప్పడంతో మరింత కుంగి పోయాడు మనోవేదనతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు సదయ్య మృతితో కూతుళ్లుఅక్షయ అక్షితలు అనాథలయ్యారు దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మానేరు వాగులో దూకి వ్యక్తి ఆత్మహత్యయత్నం

### –వ్యక్తిని కాపాడిన డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** మానేరు వాగులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ ధైర్యసాహసాలతో కాపాడారు. ఈ మేరకు తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన సుర నవీన్ వయస్సు (27) అనే వ్యక్తి బుధవారం సాయంత్రం తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద మానేరు వాగులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఆ సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళ్తున్న డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ వెంటనే స్పందించి వాగులోకి దూకి ఆ వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి ఆ వ్యక్తితో మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించి ప్రాణాపాయం లెక్కచేయకుండా వ్యక్తిని రక్షించిన డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్‌లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

## తాటి చెట్టుపై నుండి కింద పడిన గీత కార్మికుడు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సుధగోని సుదర్శన్ గౌడ్ (58) అను వ్యక్తి తన వృత్తి నిమిత్తం బుధవారం రోజున ఉదయం తాటి చెట్టెక్కి దిగే సమయంలో ప్రమాదవశాత్తు మోకు జారడం తో చెట్టు పై నుంచి క్రిందకు పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన కరీంనగర్‌లోని రెనో హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఉల్లంపల్లి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ తక్షణమే హాస్పిటల్‌కు చేరుకొని బాధితుడి పరిస్థితిని పరామర్శించారు. డాక్టర్ల నివేదిక ప్రకారం సుదర్శన్ గౌడ్‌కు తీవ్ర గాయాలు కాగా ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనతో గీత కార్మికుడి కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమై ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారు.

## అయ్యప్ప ఆలయములోప్రత్యేక పూజలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త** మండల కేంద్రములో నిర్మించిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతే కాకుండా పారువెల్ల గ్రామములో ఉన్న శ్రీ లక్ష్మి గణపతి ఆలయ 15 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీలు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య, భక్తులు అన్నాడి మహేందర్రెడ్డి, అంతటి శ్రీకాంత్, ఏలేటి మాధవ రెడ్డి, బోనగిరి రాము, ఐలయ్య, గోపాల చారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలు-ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భీమారం, ప్రభాతవార్త:

ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో సైబర్ నేరాలు–ఆర్థిక మోసాలపై ప్రజలకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. సందర్భంగా మేడిపల్లి ఎస్ఐ ఎం.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ముఖ్యంగా యువత సైబర్ నేరాల బారిన పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ వల్ల యువత సైబర్ నేరాలకు, ఆర్థిక మోసాలకు గురవుతున్నారని, తెలియని ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని,"డిజిటల్ అరెస్ట్" అంటూ వచ్చే ఫోన్ కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్




వంటి మత్తు పదార్థాల వైపు యువత ఆకర్షితులు అవుతున్నారని, తక్షణ అవసరాల పేరిట లోన్ యాప్స్ ద్వారా రుణాలు తీసుకుని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని హెచ్చరించారు.సైబర్ మోసం జరిగిందని తెలుసుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన డబ్బు తిరిగి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి కౌన్సిలర్లు మాట్లాడుతూ, కొంతమంది నకిలీ (ఫేక్) ప్రొఫైల్స్ సృష్టించి తెలిసిన వారిలా మాట్లాడుతూ యూపీఐ ద్వారా డబ్బులు అడుగుతుంటారని, ఇలాంటి అభ్యర్థనలకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. సైబర్ మోసాలపై అవగాహనే ఉత్తమ రక్షణ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి కౌన్సిలర్లు నవీన్, మేఘమాల, భీమారం గ్రామ నాయకులు చెక్కపెల్లి సంజీవ్, శంకర్ గౌడ్, చెక్కపెల్లి రఘు, సాగర్ రావు, విశ్వంబర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాత్రివేళ ప్రమాదాలు నివారించాలంటే రేడియం స్టిక్కర్లు అవసరం

భీమారం, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా భీమారం మండల కేంద్రంలో ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేడిపల్లి ఎస్.ఐ. ఎం.శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు ట్రాక్టర్ల ముందు, వెనుక భాగాల్లో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాత్రి వేళల్లో, పొగమంచు ఉన్న సమయంలో వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు ఉండడం వలన వెనక నుండి వచ్చే వాహనదారులు ముందుగానే అప్రమత్తమవుతారన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, ట్రాక్టర్లు సహా అన్ని రకాల వాహనాలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇది కేవలం పోలీసు నిబంధన మాత్రమే కాదు, వాహనదారుల ప్రాణాలను కాపాడే ముఖ్యమైన చర్య అని అన్నారు. రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ నాయకులు చెక్కపెల్లి సంజీవ్, శంకర్ గౌడ్, చెక్కపెల్లి రఘు, సాగర్ రావు, విశ్వంబర్, భీమారం గ్రామ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ 27వ వార్డుకు చెందిన అంబటి శ్రీనివాస్ జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు శ్రీనివాస్కు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని అన్నారు..అలాగే ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## బీఆర్ఎస్ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్‌గా బైరి విజయ్, కో కన్వీనర్ ల నియామకం

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్‌గా బైరి విజయ్, కో కన్వీనర్ ల నియమించినట్లు బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. కోరుట్ల పట్టణ, మండల బీఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్, కో కన్వీనర్ లకు నియామక పత్రాలు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్‌గా బైరి విజయ్ కుమార్, కో కన్వీనర్లుగా సుతారి నవీన్ కుమార్, వనపర్తి క్రాంతికుమార్, వేముల నాగరాజు, కటుకం రాజేష్, ఊరడి నరేందర్, రాస గౌతమ్, అల్వాల వినయ్ కుమార్, సదుల మాధురి, ఓటారికారి రంజిత, గట్ల సృజన్ కుమార్ లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ నియామకాల పట్ల భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, సింగిరెడ్డి నారాయణ రెడ్డి, కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యదర్శి గుడ్ల మనోహర్ తదితర నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ లీగల్ సెల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన భారత రాష్ట్ర సమితి పార్టీ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ కో కన్వీనర్లు పార్టీ న్యాయపరమైన కార్యకలాపాలను సమర్థవంతంగా బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## మాజీ సర్పంచ్ మెన్నేని రవీందర్ రావుకు మాతృ వియోగం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మెన్నేని రవీందర్ రావు మాత ఆనందబాయి మంగళవారం స్వర్గస్థులయ్యారు. ఆమె గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక నాయకులు హాజరై నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు.అంత్యక్రియల్లో జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఓరుగంటి రమణారావు, మాజీ జడ్పీటీసీ హరిచరణ్ రావు, చంద్రప్రకాష్ రావు, భుజంగరావు, రాజు పి. ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ సంజన శ్రీనుగౌడ్, మాజీ సర్పంచ్ అభిలాష్, బీజేపీ మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్. రెడ్డి, , జలపతి రెడ్డి, తిరుమలరావు, రాఘవరెడ్డి, సురేందర్ రావు, కృష్ణారావు కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ షాపింగ్ మాల్ పునః ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల కల్లూరు రోడ్ లోని ఆనంద్ షాపింగ్ మాల్ ను బుధవారం పునః ప్రారంభించారు. షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావులు షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అంజుమ, ఎంఈఓ ఆకుల లక్ష్మీనర్సయ్యలు తెలిపారు. ఈ పోటీలను శుక్రవారం ప్రారభిస్తామని, పోటీల్లో పాల్గొనేవారు ఆన్లైన్ రిజిస్రేషన్, ఆధార్ కార్డ్ తీసుకొని ఉదయం 9 గంటల వరకు గురుకుల పాఠశాలకు రావాలన్నారు. బాలికల, మహిళల బాలుర, పురుషుల కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, అథ్లెటిక్ పోటీలకు నియోజక వర్గ ఎంపికలు జరుగుతాయన్నారు. పిడి లు శ్యాంసుందర్, పవన్, ఐఎల్ అశోక్, ఎం.లక్ష్మణ్ పిఈటిలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కాంప్లెక్స్ సమావేశం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లిలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు రాబోయే ఫిబ్రవరి 26వ తేదీన దేశవ్యాప్తంగా మూడవ తరగతి పిల్లలకు జరిగే సర్వే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ ఉంటుందని దీని కొరకు మూడవ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే సన్నద్ధం చేయాలని రిసోర్స్ పర్సన్స్ డి. గోవర్ధన్, ఎం. రోజా రాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లంలో, గణితంలో పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఎలా చెప్పవచ్చు చాలా చక్కగా వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనరసయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, సి ఆర్ పి చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సర్వే అస్త్రం.. టికెట్ తంత్రం

గోదావరిఖని , ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నగారా మోగగానే రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలైంది. నోటిఫికేషన్ విడుదలకు ముందే అభ్యర్థుల ఎంపికపై పార్టీలన్నీ పూర్తి స్థాయి వ్యూహారచనలో నిమగ్నమయ్యాయి. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు.. ఈసారి సర్వేనే ఆయుధంగా మార్చుకున్నాయి. ఎవరు గెలుస్తారు? ఎవరు గెలిపిస్తారు? అన్న కోణంలో 'గెలుపు గుర్రాల' వడపోతకు శ్రీకారం చుట్టాయి.రామగుండం కార్పొరేషన్ మేయర్ పదవితో పాటు జిల్లాలోని పురపాలికల్లో ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్, భాజపా, భారాస పార్టీల మధ్య నిశ్శబ్ద రాజకీయ యుద్ధం సాగుతోంది.గత రెండు వారాలుగా అధికార, ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు వరుస సమావేశాలతో క్షేత్రస్థాయిని కదిలించారు. అధికార పార్టీ తరఫున మంత్రులు స్వయంగా రంగంలోకి దిగి పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. ఇతర పార్టీలు కూడా అదే బాటలో పయనిస్తూ.. నాయకత్వం, కేడర్, ఓటర్లను సమన్వయం చేసే పనిలో పడ్డాయి.ఇదే సమయంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ ఓటరు నాడిని పట్టే ప్రయత్నం చేశాయి. ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణ, అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్, సామాజిక సమీకరణలు, స్థానిక సమస్యలు అన్నింటినీ నిశితంగా అధ్యయనం చేస్తున్నాయి.అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో ముందంజలో ఉంది. ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా.. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు గాను ఏకంగా 710 మంది టికెట్ల కోసం పోటీపడ్డారు. ఒక్కో డివిజన్‌లో 10 నుంచి 20 మంది వరకు ఆశావహులు ఉండటంతో పోటీ తీవ్రంగా మారింది.అభ్యర్థుల గెలుపు అవకాశాలపై ప్రైవేటు సంస్థ లతో పక్కాగా సర్వేలు నిర్వహించారు.



రాజకీయ నేపథ్యం, ఆర్థిక బలం, ప్రజల్లో పట్టు, సమస్యలపై అవగాహన వంటి అంశాలపై పార్టీ నేతలు సమగ్ర సమాచారం సేకరించారు. గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను సమర్థంగా పరిష్కరించగల సామర్థ్యం ఉందా? లేదా? అన్న కోణంలోనూ అభ్యర్థులను పరీక్షిస్తున్నారు. భాజపా-భారాస 'మేయర్ మిషన్'అధికార పార్టీకి దీటుగా భాజపా, భారాసలు కూడా అభ్యర్థుల ఎంపికలో సర్వేనే ప్రధాన ఆధారంగా తీసుకున్నాయి. నగర మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఈ రెండు పార్టీల నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.నగరపాలికతో పాటు మూడు పురపాలికల వార్డుల్లోనూ ప్రజల్లో నిత్యం ఉండే, స్థానిక సమస్యలపై పట్టున్న వారికే టికెట్లు ఇవ్వాలన్న దిశగా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఇందుకోసం కేడర్ అభిప్రాయాలు, స్థానిక నాయకుల సూచనల్నీ పరిగణనలోకి తీసుకుంటున్నారు.టికెట్ల కోసం నేతల ప్రదక్షిణలుమరోవైపు మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు టికెట్ల కోసం లాబీయింగ్‌ను ముమ్మరం చేశారు. అగ్రనేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ అవకాశాలను బలపరుచుకునే ప్రయత్నంలో ఉన్నారు. టికెట్ దక్కకపోతే రెబల్స్‌గా బరిలోకి దిగాలన్న ఆలోచనలు కూడా కొందరిలో మొదలైనట్లు సమాచారం.మొత్తంగా మున్సిపల్ ఎన్నికల పోరు మొదలవకముందే రాజకీయ వేడి పెరిగింది. సర్వే అస్త్రంతో పార్టీలన్నీ గెలుపు గుర్రాల కోసం వేట సాగిస్తున్నాయి. చివరికి టికెట్ దక్కేది ఎవరికో.. ఓటరు తీర్పు ఎవరి వైపో అన్నది వేచి చూడాల్సిందే.

## గోలివాడలో సమ్మక్క-సారలమ్మ జాతర

సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

గోదావరి ఖని, ప్రభాత వార్త:



రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం గోలివాడ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో భాగంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు, వారి సతీమణి మనాలి ఠాకూర్ గారు సారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, మండల నాయకులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్‌తో భరోసా

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు భరోసా కల్పిస్తున్నాయని ఉపసర్పంచ్ లంబ రాజు అన్నారు. బుధవారం నిజామాబాద్ గ్రామంలో మారుపాక గణేష్‌కు రూ.25వేలు, బాస పోషవ్వకు రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో దవాఖనలో చికిత్స ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఇక్కడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రాజయ్య, యువకులు మనోహర్, కల్యాణ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలను అందించాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి రజిత అన్నారు. మండలంలోని సుద్దాల గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా రికార్డులలో గర్భిణీల నమోదు సంఖ్య, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న చికిత్స వివరాలను తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్య పరమైన సమస్యలు వస్తే వెంటనే సిబ్బంది నిరక్ష్యం వహించకుండా సేవలను అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ దవాఖనలో గర్భిణుల సంఖ్యను పెంచే దిశగా కృషి చేయలన్నారు. ఇక్కడ వైద్యాధికారి చిరంజీవి, సీహెచ్‌వో బాలచంద్రం, ఎఎన్ఎం కవిత తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ బీర్ పూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో అతి పెద్ద పుణ్య క్షేత్రం శ్రీ బీర్ పూర్ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం రోజు నుండి ఘనంగా ప్రారంభమైనవి. మధ్యాహ్నం విశ్వక్సే నారాధన, ధ్వజారోహణ, అంకురార్పన, కలశ స్థాపన నిర్వహించడం ద్వారా జాతర ప్రారంభమైనట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపినారు. సాయంత్రం శ్రీ స్వామివారి ఊరేగింపు సేవ బీర్పూర్ నర్సింహులపల్లి గ్రామల మీదుగా సాగి ఉదయం గుట్ట పైన దేవస్థానం వరకు చేరుకోగలదని భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్స వాలకు ముస్తాబైంది. బుధవారం నుంచి ఫిబ్రవరి 8 వరకు నిర్వహించే ఉత్స వాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకోనున్నారు. ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.6న రథోత్స వం(బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఈ నెల 29న అగ్నిప్రతిష్ఠాపన, బలిహరణం, 30న విశేష అభిషేకం, గరుడ కళ్యాణం, గరుడ ముద్దలు, స్వామివారి కళ్యాణం, 31న నరసింహ ఇష్టి నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు, యశోద రమేష్, గుమ్మడి రమేష్, శ్రీమతి పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, చల్ల లక్ష్మణ్ యాదవ్, ఎనగంటి సతీష్, శెట్పల్లి సత్యనారాయణ,నర్సింహులపల్లె సర్పంచ్ శ్రీమతి! శ్రీ ఎడ్ల సృజన సుశీల్ ,రఘు దేవస్థానం జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 31 నుంచి సీఎం కప్ క్రీడల పోటీలు

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలంలో ఈ నెల 28 నుంచి జరగాల్సిన సీఎం కప్2025 మండల స్థాయి పోటీలను ఈ నెల 31 నుంచి చేపట్టేందుకు షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఎంపిడిఒ శైలూరాణి తెలిపారు. మేడారం జాతరను దృష్టిలో ఉంచుకొని వాయిదా వేసినట్లు తెలిపారు. 31న శనివారం రామగిరి మండలంలోని జెఎన్‌టియు కాలేజీలో క్రీడలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొని క్రీడలకు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడు రంజిత్‌కు ఘన సన్మానం

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండలం పొత్కపల్లి మారుతీ ఆటో యూనియన్ ఎన్నికల్లో ఇటీవల అధ్యక్షునిగా ఎన్నికైన జీలకుంట గ్రామానికి చెందిన సొల్లు రంజిత్‌ను జీలకుంట అంబేద్కర్ సర్కిల్ వద్ద శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఆటో కార్మికులు పాల్గొని రంజిత్‌ను అభినందించారు యూనియన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రంజిత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ, ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ముంజాల శ్రీధర్, మాచర్ల మధుకర్, పూదరి సుమలత, మధు, గొట్టే రాజేందర్, బంగారి రాజమనోహర్, ఎల్కపల్లి శేఖర్, బొంగోని శ్రవణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రంజిత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ఆటో కార్మికులకు కృతజ్ఞతలు తెలుపుతూ, యూనియన్ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని అన్నారు.

## వివివిధ డివిజన్లలో నామినేషన్ల దాఖలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నగర పాలక సంస్థ పరిధిలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో పలు డివిజన్లలో అభ్యర్థులు తమ నామిన ేషన్లను దాఖలు చేశారు.పద్నాలుగు, పదహారు, ఇరవై నాలుగు డివిజన్లలో రెండు చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. అదే విధంగా పది, పంతొమ్మిది, ఇరవై, ముప్పది, ముప్పది మూడు, యాభయ్ ఐదు, యాభయ్ ఏడు డివిజన్లలో ఒక్కొక్క నామినేషన్ చొప్పున దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని తెలిపారు.

## ఆర్థిక సహాయం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్న పల్లి గ్రామానికి చెందిన బాలే శివప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు మృతుని కుటుంబానికి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారు కుటుంబానికి బుధవారం ఇన్సూరెన్స్ తరుపున ప్రగాఢ సంతాపం తెలిపి బాధిత కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించారు అనంతరం మృతుని భార్య వసంతకు 50,000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ ఆర్ఎం వెంకటరాజం పెద్దపల్లి డివిజన్ మేనేజర్ మహేందర్ కాల్వ శ్రీరాంపూర్ మేనేజర్ అఖిల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సేల్స్ ఆఫీసర్లు అనుముల సుధారాణి గంగుల కుమార్ ఇన్సూరెన్స్ సిబ్బంది మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారుఅలాగే మృతుడి కుటుంబాన్ని మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు

# కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుంటాం

### బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని
### బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు
### బిజెపిలో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ వైపే ప్రజలు ఉన్నారని, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుంటామని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మెట్ పల్లి పట్టణంలోని పలు వార్డులకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండో వార్డు నుంచి యామ రాధ, ఏడో వార్డు నుంచి ధర్మపురి స్వరూప, ఇల్లెందుల లత, 16వ వార్డు నుంచి అరిసె వనజ, మరి కొంత మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలో చేరగా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాయకులు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో తమ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ లో బీజేపీ జెండాను ఎగరేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, పార్టీ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ న్యాయవాది ఏలేటి నరేందర్ రెడ్డి, ఎనిమిదో వార్డు ఇంచార్జీ తల్లోజీ భాస్కర్, నాయకులు మిట్టపల్లి కృష్ణ మూర్తి, వడ్డేపల్లి శివ కుమార్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీలో చేరిన వారు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం కార్యదర్శి మహేష్.



**మెట్ పల్లి అర్బన్,ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డులలో పోటీ చేసే విశ్వ బ్రాహ్మణ అభ్యర్థులకు వివిధ రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం సంయుక్త కార్యదర్శి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగల మహేష్ అన్నారు. పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో విశ్వబ్రాహ్మణులతో కలిసి బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో 26 వార్డులలో ప్రతి ఒక్క వార్డులో విశ్వ బ్రాహ్మణులు సుమారు 400 మంది ఓటర్లు ఉంటారని, విశ్వబ్రాహ్మణ అభ్యర్థులకు రాజకీయ పార్టీలు,పార్టీలకు అతీతంగా కచ్చితంగా టికెట్ విజ్ఞప్తి చేశారు. అలాగే వార్డులలో పోటీ చేసే విశ్వ బ్రాహ్మణ అభ్యర్థులను సంఘం తరఫున ఐక్యగా ప్రచారం నిర్వహించి, గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్య క్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు బెజ్జరపు శ్రీనివాస్, కోటగిరి దశరథం, మెటుపల్లి సిల్వర్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తోగిటి రమేష్, వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బెజ్జరపు నవీన్,స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, కోశాధికారి మల్యాల రాజశేఖర్, ఉపాధ్యక్షులు, శ్రీ పాల్ సతీష్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్,నాయకులు కోటగిరి తిరుమల చారి,తిప్పర్తి వెంకటేష్, దోనోజు వెంకటేష్,తునికి కిషన్, శ్రీరామోజీ ప్రవీణ్,ఎల్లేశ్వర్ల శ్రీనివాస్, వెంకట నరసయ్య, తోగిటి నరేష్,తుమ్మనపల్లి రాంప్రసాద్,తిప్పరపు లక్ష్మణ్,తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి

### నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి..
### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన
### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పెల్లి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేల చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి,స్పీకర్‌లకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్.



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి,స్పీకర్ లకు కేటిఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని, రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సీఎం రేవంత్ రెడ్డిని,శాసనసభ స్పీకర్ ను ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్న కేటిఆర్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేటీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం కోల్పోయిన క్షణ నుండి రోజుకు ఒక ర్నకగా ముఖ్యమంత్రి,మంత్రులపై, స్పీకర్ పై కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోల్పోయిన అక్కసుతో మాట్లాడుతూన్నారన్నారు. కేటీఆర్ తన ఇంటి సమస్యలను బజార్లో పడకుండా కాపాడుకొని ఇంటి సమస్యలను పరిష్కరించుకొన్న తర్వాత ప్రజలకు సేవ చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం పై అర్థరహిత వ్యాఖ్యలు సరికాదని పేర్కొన్నారు

# మెట్‌పల్లి వార్త



# ఆత్మహత్యకు కారణం అయిన కేసులో శిక్ష ఖరారు

### నిందితులకు ఐదు ఏళ్ల జైలు శిక్ష,ఒక్కొక్కరికి రూ.2000 రూపాయల జరిమాన.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** కన్న కొడుకును బలవంతంగా దూరం చేసి తీవ్ర మనస్థాపానికి గురిచేసి, ఆత్మహత్యకు పాల్పడే విదంగా చేసిన కేసులో నిందితులుగా ఉన్న ఆరుగురికి మెట్పల్లి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డి. నాగేశ్వర్ రావు ఐదేళ్ల సాధారణ కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.2,000/ చొప్పున జరిమాన విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళితే..జగిత్యాల పట్టణానికి చెందిన పెద్దిరాజు కు మల్లాపూర్ మండ్నల, మ్నుత్యపేట గ్రామానికి చెందిన సునీత తో 2004 సంవత్సరంలో వివాహం జరిగింది.వారికి మురారి అనే కుమారుడు ఉండగా.. సునీత అనారోగ్య కారణాలతో 02062011న ఉరివేసుకుని మృతి చెందింది.సునీత మృతి చెందిన అనంతరం,ఆమె తల్లిదండ్రులు,బంధువులు మురారి ని తీసుకెళ్లి,తండ్రి పెద్దిరాజు కు ఇవ్వకుండా వేధింపులకు గురిచేశారు. తన కుమారుడిని చూడనివ్వక,అత్తింటి వారు దుర్భాషలాడడంతో పెద్దిరాజు తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు.ఈ నేపథ్యంలో 04102011న పెద్దిరాజు మ్నుత్యపేట కు వెళ్లి తన కుమారుడిని ఇవ్వమని కోరగా, నిందితులు అందరూ కలిసి డబ్బులు డిమాండ్ చేస్తూ.. కుమారుడిని ఇవ్వకుండా, తీవ్రంగా వేధించడం తో అక్కడే ఉన్న యాసిడ్ సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వెంటనే అతడిని మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి,అనంతరం జగిత్యాల,కరీంనగర్ ఆసుపత్రులకు తరలించగా, 05102011న చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు,సమగ్ర విచారణ అనంతరం నిందితుల వేధింపుల కారణంగానే పెద్దిరాజు ఆత్మహత్యకు పాల్పడ్డాడని నిర్ధారించారు.నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా,సాక్షులను విచారించిన న్యాయమూర్తి ఆరుగురి కి ఐదు సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ.2000/ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.శిక్ష విధించబడిన నిందితుల వివరాలు.. సింగసాని స్వామి,లక్ష్మి,మహేష్,ఐతరవేని భూమయ్య,రామడుగు రవి,బఘ లక్ష్మి,లు కాగా ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన సబ్ ఇన్స్పెక్టర్లు శశిధర్ రెడ్డి, సత్యనారాయణ,రాజమౌళి, పి.పి. ఆనంద్,సీ ఎం ఎస్ ఎస్ ఐ శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ వినోద్‌లను జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# మొదలైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదటిరోజు 17 నామినేషన్లు దాఖలు





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల నగార మోగినవేల అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ బుధవారంతో మొదలైంది మొదటిరోజు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు 17 మంది నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల మేరకు బిజెపి 5 మంది అభ్యర్థులు కాంగ్రెస్ ఐదు మంది అభ్యర్థులు టిఆర్ఎస్ ఐదు మంది అభ్యర్థులు ఇండిపెండెంట్ ఇద్దరు నామినేషన్ దాఖలు చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఏడవ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా ధ్యానపల్లి రాధా ప్రసాద్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.17 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా మైలారపు లింబాద్రి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# పిఆర్సీ వెంటనే అమలు చేయాలి

**డి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

పిఆర్సీ వెంటనే అమలు చేయాలనీ డి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి డిమాండ్ చేశారు .ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్లలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు .సమా వేశానికి ముఖ్యఅతిథిగా డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జ్ వైద్యుల రాజిరెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ సి గడువు ముగిసి రెండు సంవత్సరాల కాలం దాటినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని, దీనివలన ఉపాధ్యాయ, ఉద్యోగులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని అన్నారు .ప్రభుత్వం వెంటనే పిఆర్సీ నివేదికను తెప్పించుకొని సముచితమైన పి ఆర్ సి ఫిట్మెంట్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు . ఉపాధ్యాయులు టెట్ పట్ల చాలా ఆందోళన చెందుతున్నారని, 20 ఏళ్లకు పైగా సర్వీస్ కలిగి నటువంటి ఉపాధ్యాయులు ప్రస్తుత పరిస్థితిలో టెట్ అర్హత సాధించాలనే ఎన్ సి టి ఈ




నిబంధన సహేతుకం కాదని టెట్ పరీక్షను 2011లోపు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి , జిల్లా పూర్వాధ్యక్షులు రాష్ట్ర కౌన్సిలర్ దొంతుల శ్రీహరి.జిల్లా కమిటీ సభ్యులు సురేష్, విష్ణు , ఎల్లయ్య రాష్ట్ర కౌన్సిలర్లు సత్యనారాయణ, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ బాధ్యులు పాల్గొన్నారు.

## హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు

**-కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్ను బుధవారం ప్రారంభించారు.ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు.!!ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చుని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియామకం



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రెరా సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకమయ్యారు.ఈ సందర్భంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిశారు .జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## తంగళ్లపల్లి తహసీల్దార్‌గా విజయ ప్రకాష్ రావ్

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల తాసిల్దారుగా విజయ ప్రకాష్ రావు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వర్తించిన జయంత్ వేములవాడ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని మండల ప్రజలను కోరారు.

## నామినేషన్ కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నామినేషన్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచి నీటి ఎద్దడిని నివారించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త :**

రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచి నీటి కరువు లేకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ తెలిపారు.మండల పరిషత్ కార్యాలయములో బుధవారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరత అధికారులు ప్రతి గ్రామములో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మంచి నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల్లో పాడైన బోర్లు అవసరాన్ని బట్టి బాగుచేయించాలని సర్పంచులకు సూచించారు.ఈ కార్యక్రమంలోఆయా గ్రామాల సర్పంచులు,సంబంధిత అధికారులు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్యలో అరైవ్అలైవ్ కార్యక్రమం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలోరక్షక భట నిలయం ఆధ్వర్యంలోబుధవారం అరైవ్అలైవ్ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాల గురించి పోలీసులు అవగాహన కల్పించారు.వాహనాల రిజిస్ట్రేషన్,లైసెన్సు, ఇన్సూరెన్స్, హెల్మెట్ ధారణ,డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలగు అంశాల గురించి వివరించారు.అనంతరం సి ఆర్ పి లచే గ్రామ సంఘాల మండల సమాఖ్య అధ్యక్షులకు ఆర్థిక నియంత్రణ,సి ఐ ఎఫ్,నిధుల సమీకరణ, సంస్థల బలోపేతం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోఏపిఎం కుమారస్వామి,హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ మహేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య,సీసీలు రామచంద్రారెడ్డి,వెంకటేశం,రామచంద్రం,విట్టల్ రెడ్డి,రాజేశ్వరి, సి ఆర్ పి లు వనజ,నర్మద లు గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఏఐసిసి ఇంచార్జిని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా పర్యటనలోభాగంగా ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను రేపాక సర్పంచ్ కాత మల్లేశం బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఇరువురిని సర్పంచ్ శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాబు ఉన్నారు.

## అంగన్ వాడి భవనానికి సర్పంచ్ భూమి పూజ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం ఇంద్ర నగర్ గ్రామ అంగన్ వాడి భవన నిర్మాణానికి సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 లక్షల రూపాయలతో అంగన్ వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న,ఉప సర్పంచ్ కంకణాల నాగరాజు,వార్డు సభ్యులు చిలకలపల్లి భాను,సల్ల సంపత్,కుంట శిరీష,వినుకొండ ఎల్లవ్వ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త

## గ్రామ పంచాయతికి కంప్యూటర్ వితరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్ల గ్రామ పంచాయతీకీ గ్రామ యువకులు లింగంపెల్లి రాజు,ఆళ్ళ సంతోష్ రెడ్డి లు బుధవారం కంప్యూటర్,ప్రింటర్, జిరాక్స్ మిషన్,స్కానర్ ను బహుకరించారు.దాదాపు 70 వేల విలువ గల వస్తువులను అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని సూచించారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యువకులు కంప్యూటర్ వితరణ చేయడం శుభ సూచకం అన్నారు.దాతలకు పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ వంశీ,కార్యదర్శి తిరుపతి,వార్డు సభ్యులు నరేందర్,సులోచన, రుచిత,వెన్నెల,కళ, అశోక్, శేఖర్, నాగరాజు,మధు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మహాకాళి వార్షికోత్సవ వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



శ్రీ మహాకాళి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగాయి. రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని వేద పండితుల మంత్రోత్సవాలతో అమ్మవారికి మహాభిషేకం, మహా చండీ హోమం, కుంకుమార్చన నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో మహా చండి హోమము కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, శివ లతోపాటు పలువురు పండితులు మహా చండీ హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి సేవ సంక్షేమ సంఘ నాయకులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లింగన్నపేటలో రోడ్డు భద్రత మాసోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో బుధవారము రోడ్డు భద్రత మాసోత్సవం నిర్వహించారు. ఎంవిఐ లక్ష్మణ్, ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. మోటర్ వాహన నిబంధనలు రోడ్డు భద్రతపై ప్రచారం నిర్వహించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు ఇబ్బందులు పడవద్దని సూచించారు. తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో రవాణా, పోలీస్ సిబ్బంది లతోపాటు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

-మున్సిపల్ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి

-ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికల కోడ్ నియమావళిని అందరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్ లో బుదవారం ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) బి. రాజ గౌడ్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలు మరియు పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం నిబంధన పాటించాలని కోరారు. ఎన్నికలు జరుగు 5 మున్సిపాలిటీల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం హైస్కూల్‌లో సీఎం కప్ క్రీడల జోరు

## - మండల స్థాయి ఎంపిక - షెడ్యూల్ విడుదల

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా నిర్వహిస్తున్నరెండవ ఎడిషన్ సీఎం కప్ 2026 మండల స్థాయి పోటీలకు వేదిక ఖరారైంది.జగిత్యాల రూరల్ మండల స్థాయి క్రీడల ఎంపికలు అంతర్గాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ములస్తం గంగాధర్ ప్రకటించారు.ఈ పోటీల నిర్వహణపై జగిత్యాల రూరల్ మండల ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీల విజయవంతానికి ప్రణాళికలు రూపొందించారు.జనవరి 30,2026 బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ విభాగాల్లో,ఫిబ్రవరి 02, 2026 బాలురకు ఖోఖో,కబడ్డీ,వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడతాయి.క్రీడాకారులు నిర్ణయించిన తేదీల్లో ఉదయం 9 గంటలకల్లా అంతర్గాం హైస్కూల్ మైదానానికి చేరుకోవాలి.పోటీల్లో పాల్గొనే వారు తప్పనిసరిగా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఫారమ్‌తో హాజరు కావాలని అధికారులు స్పష్టం చేశారు. మండలంలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, ఎం సి సి మరియు ఎం సి ఎం సి లను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమాచారం మరియు సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24..7 సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, జిల్లా నోడల్ ఆఫీసర్లు కె. రాజ్ కుమార్, పి. నరేష్, వి. భాస్కర్, కలెక్టరేట్ ఏవో హకిమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,7 తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదలైంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.2026 జనవరి 28 నుండి ఫిబ్రవరి 28,వరకు టిజిఎంఎస్.తెలంగాణ. జిఓవి.ఇన్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించబడతాయని,2026 ఏప్రిల్ 19న పరీక్షలు నిర్వహించనున్నారు.ఓసి విద్యార్థులకు 200, ఇతర వర్గాలకు బీసీ,ఎస్సీ, ఎస్టి,పి హెచ్ సి, ఈడబ్ల్యూఎస్ 125గా దరఖాస్తు రుసుము చెల్లించాలని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి. సరితా దేవి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి మెరుగైన వసతులు ఉన్న మోడల్ స్కూల్ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనారోగ్య బాధితురాలికి రూ. 5 లక్షల ఎల్‌ఓసి

-చింతల్లపల్లి గ్రామ యువతికి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం భరోసా

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతల్లపల్లి గ్రామానికి చెందిన కెంచ శ్రావ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం చొప్పదండి శాసన సభ్యులు మేడిపెల్లి సత్యం ఐదు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను మంజూరు చేశారు. మంజూరి పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్ బాధితురాలి తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి వినోద్ రెడ్డి, గుర్రం అనిల్ పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి శ్రావ్య త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.





# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికలు నిర్వహించే జగిత్యాల , రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయింది అన్నారు, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# రసాయన ఎరువులు తగ్గించాలి

నానో ఎరువులతోనే మేలు

ఇఫ్కో అవగాహన సదస్సులో అధికారుల పిలుపు





**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా మానవాళి ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని, దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు నానో ఎరువుల వైపు మొగ్గు చూపాలని అధికారులు,శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు.బుధవారం జగిత్యాల మండలం రూరల్ పొలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జగిత్యాల,మంచిర్యాల జిల్లాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల,ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీల కార్యదర్శులకు ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడటం వల్ల పంట దిగుబడితో పాటు నాణ్యత పెరుగుతుందన్నారు.తెలంగాణ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపాశంకర్ మాట్లాడుతూ,ఇఫ్కో సంస్థ ప్రపంచంలోనే మొదటిసారిగా నానో టెక్నాలజీని ఎరువుల తయారీలో ప్రవేశపెట్టిందని, ఇఫ్కో నానో యూరియా, నానో డిఏపి వాడకం వల్ల సానుకూల ఫలితాలు వస్తున్నాయని వివరించారు.హైదరాబాద్‌కు చెందిన క్రీడా శాస్త్రవేత్త గిరిజ వేణి మాట్లాడుతూ ఆరుతడి పంటల్లో నానో ఎరువులు అద్భుత ఫలితాలిస్తున్నాయని,భూమిలో తేమ తక్కువగా ఉన్నా పైపాటుగా పిచికారీ చేయడం ద్వారా పంటకు కావాల్సిన నత్రజని,భాస్వరం అందించవచ్చని తెలిపారు.నానో ఎరువులు వాడే రైతులకు ఇఫ్కో సంస్థ ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అందిస్తోంది.20 నానో ఎరువుల బాటిళ్లు కొనుగోలు చేసిన రైతులకు గరిష్టంగా రెండు లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా కలుగుతుందని ఇఫ్కో జిల్లా అధికారి శ్రీధర్ వెల్లడించారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇఫ్కో బజార్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సహకార అధికారులు మనోజ్, సత్యనారాయణ మంచిర్యాల,శాస్త్రవేత్తలు పి. రవికుమార్,సాయినాథ్,వివిధ సంఘాల కార్యదర్శులు,ఫెర్టిలైజర్ సేల్స్ మెన్ ,ఎఫ్.పి.ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు నామినేషన్ కేంద్రాలను ఏసీపీ ఎం. రమేష్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియ శాంతియుత వాతావరణంలో జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు ఎవరినీ అనుమతించవద్దని, కేంద్రం లోపలికి అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు.



# మొదటి రోజు హుజురాబాద్‌లో 15, జమ్మికుంటలో 11 నామినేషన్లు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మొదటి రోజు హుజురాబాద్‌లో 15నామినేషన్లు దాఖలు కాగా, జమ్మికుంట మున్సిపాలిటీలో 11 నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, సయ్యద్ ముసబ్ అహ్మద్‌లు తెలిపారు. మంగళవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిబంధలన మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధేశాల మేరకు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ, పకడ్బందిగా ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొదటి రోజు నామినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్ అలం, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవిలు హుజురాబాద్, జమ్మికుంట నామినేషన్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు పలు సూచనలు



చేసారు. దాఖలైన నామినేషన్ల వివరాలను ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని పరిశీలించి వెనువెంటనే రోజు వారిగా టిపోల్ ఆప్‌లో అప్లోడ్ చేయాలని నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్కల ద్వారా వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రశాంత వాతవారణంలో పారదర్శకంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ అధేశించారు. ఈ నెల 30వ తేది వరకు ఉదయం 10.30 నిమిషాల నుండి సాయంత్రం5 గంటల వరకు నామినేషన్‌లు దాఖలు చేయవచ్చునని కలెక్టర్ సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణంగా పరిశీలన జరిపేలా అవసరమైన, తగినంత సిబ్బందిని నియమించామని అధికారులు వెల్లడించారు. నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని మున్సిపల్ కమీషనర్‌లు అయాజ్, ముసబ్ అహ్మద్‌లు వెల్లడించారు. జమ్మికుంటలో నామినేషన్ కేంద్రాన్ని సిపి మహ్మద్ గౌస్‌అలం, ఎసిపి మాధవి, సిఐలు రామకృష్ణగౌడ్, హుజురాబాద్ సిఐ కర్ణాకర్‌లు పరిశీలించి, అక్కడ తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేసారు. నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలను సిపి గౌస్ అలం, ఎసిపి మాధవిలు ప్రత్యేకంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలైన హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాలలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేసారు. స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలు, హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న



కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూంలను సిపి గౌస్ అలం క్షుణంగా తనిఖీ చేసారు. తీసుకోవల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్/ జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు. హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ, పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ పర్యటనలో సిపితో పాటు ఏసిపి మాధవి, జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో ఎంజెపి బాలుర పాఠశాలలో మంగళవారం, బుధవారం సిఎం కప్పులో భాగంగా మండల స్థాయిలో జరిగిన క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనటువంటి ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు ఇంతటితోనే ఆగిపోకుండా జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో కూడా గెలుపొంది మండలానికి మంచి పేరు ప్రతిష్టలు, అదే విధంగా వారి కుటుంబానికి కూడా మంచి పేరు తేవాలని కోరారు. క్రీడలలో రాణించడం వలన విద్యార్థిని, విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మంగళవారం, బుధవారం క్రీడోత్సవాలలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను, పిడి ను, పిఈటిలను, ఉపాధ్యాయులను, సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించిన దాతల అందరికి కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, చదరంగం మొదలగు క్రీడలు నిర్వహించారు. కబడ్డీలో మొదటి బహుమతి మర్రిపల్లిగూడెం, రెండవ స్థానం కానిపర్తి, ఖోఖో కమలాపూర్ మొదటి బహుమతి, గూడూరు రెండవ బహుమతిలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, ఎస్‌ఐ మధు, ఎంజెపి బాయ్స్ ప్రిన్సిపాల్ రవీందర్, ఎంజెపి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కవిత, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, చైతన్య, పిడి కృష్ణమూర్తి, పిఈటి లు రాజు, కిరణ్, నాగరాజు, స్వప్న, సంగీత, విష్ణు ప్రియ, లక్ష్మి, పలు గ్రామాల క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..

### జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్ బిజెపిలో చేరిక..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజే గత 20 సంవత్సరాలుగా నాటి టిఆర్ఎస్, నేటి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న



సీనియర్ నేత జమ్మికుంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీని వీడి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని, ఆ రెండు పార్టీలు ప్రజలకు దూరమైనాయని, భారత ప్రధాని మోది పాలనలో దేశం వికాసిత్ భారత్‌గా పూరోగమిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై బిజెపి పార్టీలో చేరినట్లు రాజ్‌కుమార్ వెల్లడించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని మరింత మంది సీనియర్ నాయకులు ఆ రెండు పార్టీలకు రాజీనామా చేసి ఒకటి, రెండు రోజులలో బిజెపి పార్టీలో చేరుతారని కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్‌లతో పాటు పలువురు బిజెపి నేతలు ఉన్నారు.

## ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు -- మున్సిపల్ కమిషనర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ అన్నారు. బుధవారం



ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న 30 వార్డుల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 29,531 నమోదు అయ్యాయని, అందులో పురుషులు 14,357, మహిళలు 15,170 మంది, ఇతరులు నలుగురు ఉన్నట్లు ఆయన తెలిపారు. 30 వార్డుల నామినేషన్ల స్వీకరించడానికి గాను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు మొత్తం పది క్లస్టర్లుగా విభజించి ఒక్కొక్క క్లస్టర్లో ఒక ఆర్ఓ ఒక ఏఆర్ఓ లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఒక క్లస్టర్లో మూడు వార్డుల నామినేషన్ పత్రాలను అధికారులు స్వీకరిస్తారని అన్నారు. 28వ తేది నుండి 30వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం జరుగుతుందని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తాము నామినేషన్ పత్రాలను పూర్తి చేయడానికి ఎలాంటి సందేహాలు ఉన్నా తీర్చడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, సందేహాలను నివృత్తి కోసం అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని పూర్తి చేసిన అనంతరం నామినేషన్లను దాఖలు చేయాలని అన్నారు.

# పెద్దపల్లి వార్త



# ఫిబ్రవరి 12న సింగరేణి కార్మికుల సమ్మె

## 14 డిమాండ్లతో యాజమాన్యానికి కార్మిక సంఘం నోటీసు

### డిమాండ్లు నెరవేరకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మె హెచ్చరిక..



**గోదావరిఖని, ప్రభాతవార్త:**సింగరేణి బొగ్గు గనుల సంస్థలో పేరుకుపోయిన కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు టీబీజీకేఎస్ కార్మిక సంఘం ప్రకటించింది. ఈ మేరకు పారిశ్రామిక వివాదాల చట్టం-1947 ప్రకారం సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి సంతకం చేసిన నోటీసులో మొత్తం 14 డిమాండ్లను పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. గనుల్లో ఇటీవల విడుదల చేసిన ఓబీ అవుట్‌సోర్సింగ్, ఎండీవో తదితర పనుల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై దర్యాప్తు జరిపించాలని కోరారు.ప్రతి నెలా కార్పొరేట్ వైద్య మండలిని నిర్వహించాలని, 2025 జూలై మరియు నవంబర్ నెలల్లో నిర్వహించిన వైద్య మండలులను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయా వైద్య పరీక్షల్లో విధులకు అర్హులుగా ప్రకటించిన ఉద్యోగులు అనారోగ్య కారణాలతో పనిచేయలేకపోతున్నారని తెలిపారు.గోదావరి లోయలో బొగ్గు గనులను సంస్థకే నేరుగా కేటాయించాలని, ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని సంఘం కోరింది. ప్రతి ఉద్యోగికి సంస్థ భూమిలో 250 చదరపు గజాల ఇంటి స్థలాలు కేటాయించాలని, గృహ రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచాలని డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహా ఇతర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.51 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కారుణ్య నియామకాలలో విజిలెన్స్ జోక్యాన్ని పరిమితం చేయాలని కోరారు.2016 జూలై 1 తర్వాత ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు గ్రాట్యుటీని రూ.20 లక్షలుగా చెల్లించాలని, ఉద్యోగుల పేర్లలో ఉన్న తప్పులు సరిదిద్దాలని, మారుపేర్ల కేసులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన ప్రోత్సాహక పారితోషికాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.డిమాండ్లు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 12న సింగరేణి వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని సంఘం స్పష్టం చేసింది.

## విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గ ఎన్నిక

### ఫిబ్రవరి 1న సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**

కాలనీలోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక కోసం ఫిబ్రవరి 1వ తేదీ (ఆదివారం) ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు నాగుల మల్యాల రాజమోళి చారి తెలిపారు. స్థానిక శ్రీ విశ్వకర్మ శివాలయం ఆవరణలో జరిగే ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీతో పాటు, శివాలయ కమిటీని కూడా ఎన్నుకోనున్నట్లు తెలిపారు.కాలనీ, పోతన కాలనీలో నివసిస్తున్న విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, బాంధవులందరూ ఈ సమావేశానికి హాజరై ఎన్నిక ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థిని జైతకు నగదు ప్రోత్సాహకం

### పూర్వ డీఎస్ఓకు సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఓదెల ఆదర్శ పాఠశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని కె. జైతను జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద అభినందించారు. బుధవారం ఐడిఓసిలోని డిఈఓ కార్యాలయంలో అక్షరదాన్, ఐఐటీ హైదరాబాద్, ఎస్సీఈఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఉత్తమ విద్యార్థి'గా ఎంపికైన జైతకు రూ. 3,000 నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్‌ను అందజేశారు. అలాగే, గతేడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ, టెన్త్ క్లాస్ పరీక్షల్లో ఆన్ లైన్ శిక్షణను



సమన్వయ పరిచినందుకు గాను జిల్లా పూర్వ సైన్స్ అధికారి బి. రవినందన్ రావును 'ఉత్తమ సేవా పురస్కారం'తో డిఈఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రిజిస్ట్రేషన్‌కు జనవరి 31

**ఓదెల ప్రభాతవార్త:**



సీఎం కప్పు క్రీడల నిర్వాహనకు బుధవారం ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో అనిల్ రెడ్డి సమక్షంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఈ యొక్క క్రీడలు ఫిబ్రవరి 2, 3వ తేదీలలో ఉంటాయని క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు రిజిస్టర్ చేయించుకుందాం ఫారం తో పాటు ఆధార్ కార్డు తీసుకొని రాగలరని చెప్పారు క్రీడలకు పోటీలు మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది ఇందులో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇప్పటి వరకు 256 మంది యువతి యువకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని రిజిస్ట్రేషన్ చేసుకొనని వారు ఈ క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశం ఉండదని ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకొనే క్రీడాకారులు జనవరి 31 వరకు చేసుకోవాలని ఇదే చివరి తేదీ అని క్రీడాకారులు త్వర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్, పి ఈ టి, పిడీలు పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథ్ గంగానదిలో బిఆర్ఎస్ జెండా

### అభిమానం చాటుకున్న యువత

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని హరిపురం గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాశి విశ్వనాథ్ సన్నిధిలోని గంగా నదిలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి మిద అభిమానంతో ఆలాగే తెలంగాణ తెచ్చిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసినట్లు హరిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు జంగం సతీష్ యాదవ్ జంగం రాజకుమార్ గుండేడి వినయ్ గంధం మనీష్ కడిగిరెడ్డి రాజ్ కుమార్ రోహిత్ ఒక ప్రకటన తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు. బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు మరియు రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. బుధవారం నుంచి జనవరి 30వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, ఇందుకోసం పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాలతో పాటు రామగుండం కార్పొరేషన్ పరిధిలో 8 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 124 వార్డుల పరిధిలో నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 62 మంది రిటర్నింగ్ అధికారులు, 62 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

### -మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుండేటి ఐలయ్య

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా తన ఎత్తు బంగారం(బెల్లం) సమర్పించి ఆ చల్లని తల్లుల దీవెనలతో ఈ ప్రాంత ప్రజలందరూ అయురారోగ్యాలతో, సిరిసంపదలతో ,భోగ భాగ్యాలతో విరజిల్లి పాడి పంటలతో జీవించాలని ఆయన కోరుకు న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, మాజి సర్పంచ్ సామఢిల్లీ శంకర్ ,రాజేశం , మల్లయ్య , రాహుల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేత్రదాత భూమక్క సంస్మరణ సభ

**ఓదెల, ప్రభాతవార్త:**

నేత్రదాత రామడుగు భూమక్క సంస్మరణ సభను ఓదెల మండల కేంద్రంలో వారి నివాసంలో కుటుంబ సభ్యులు ,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి, ఫౌండేషన్ జ్ఞాపికను కూతురు అల్లుడు కనకలక్ష్మి రవి మనుమడు రాకేష్ మనుమరాలు అలేఖ్య లకు అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేరుగు సారంగం, డాక్టర్ శంకర్ , జీడి నవీన్ ,మడికొండ వీరయ్య, పద్మ, రాకేష్,కిరణ్,, సమ్మయ్య, రామడుగు స్వరూప వెంకటేశులు పాల్గొని నేత్రదాత రామడుగు భూమక్కకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమోళి కృతజ్ఞతలు తెలిపారు.



## రత్నాపూర్ నర్సరీలో 5,200 మొక్కల పెంపకం

**రామగిరి,ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని నర్సరీని బుధవారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నర్సరీలో 5,200 వివిధ రకాల మొక్కలను పెంచుతున్నామని తెలిపారు. వీటిని రాబోయే వర్షాకాలంలో గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో నాటనున్నట్లు వెల్లడించారు. మొక్కల సంరక్షణలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి కుమార్, వన సేవకులు ఈరవేన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఉద్యోగ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం అందించే 5 నెలల ఉచిత శిక్షణకు దరఖాస్తులు కోరుతున్నట్లు డైరెక్టర్ బండ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ పట్టభద్రులు అర్హులని తెలిపారు. ఏడాదికి రూ. 3 లక్షల లోపు ఆదాయం ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన 100 మందికి ఉచిత భోజనం వసతి కల్పిస్తారని తెలిపారు. ఫిబ్రవరి 8న నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక ఉంటుందని తెలిపారు. వెబ్ సైట్ ద్వారా ఈనెల 30 లోపు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9885218053 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## అసిస్టెంట్ లోకోపైలట్ అభినందించిన ఉప్పుల శ్రీనివాస్

రామడుగు ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెలిచాల సరస్వతి హైస్కూల్ పూర్వ విద్యార్థి ఎముండ్ల రాజు రైల్వేలో అసిస్టెంట్ లోకోపైలట్ ఉద్యోగం సాధించినందుకు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ బుధవారం అభినందించారు. 2017-18లో పదో తరగతి పూర్తిచేసిన రాజు హైదరాబాద్ లో డిప్లొమా, బీటెక్ పూర్తిచేసి గతేడాది రైల్వే ఉద్యోగానికి ఎగ్జామ్ రాశాడు. ఇటీవలి ఫలితాల్లో రాజు అసిస్టెంట్ లోకోపైలట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ రాజును అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగారని అన్నారు గత సంవత్సరం ఐఎఎస్ కూడా తమ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారని గుర్తు చేశారు గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్కు దీటుగా విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ విద్యా సేవలను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇంటింటికి అంబేద్కర్ క్యాలెండర్ పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను ఇంటింటికి పంపిణీ చేశారు అంబేద్కర్ చిత్రపటంతో ఈ క్యాలెండర్లను ముద్రించి దళిత కాలనీలో ప్రతి ఇంటికి అందించారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగేలా కృషి చేయాలని సూచించారు

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల అధికారి

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికల నామినేషన్ల ఘట్టాన్ని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్నికల అధికారి అశ్విని తానాజీ వాకాడే బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా పురపాలక సంఘం చేరుకొని నామినేషన్ల ప్రక్రియను అధికారుల నుండి స్వయంగా అడిగి తెలుసుకున్నారు వార్డుల వివరాలు ఓటర్ల వివరాలను తెలుసుకొని పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ మేనేజర్ ప్రశాంత్ ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## చత్తీస్గఢ్ రాష్ట్రంలో నవోదయ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త,



దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా పేరుగాంచిన చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ నవోదయ విద్యాలయం పూర్వ విద్యార్థులు చత్తీస్గఢ్ రాష్ట్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు మినీ టిబెట్గా పేరుగాంచిన మైన్ పార్ట్ సుందర ప్రదేశంలో వారంతా కలుసుకొని గత జ్ఞాపకాలను పంచుకున్నారు 198895 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు పరిస్థితులు వద్ధతులను పరిశీలించారు భారతదేశంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాలలోని విద్యార్థులను ఏకతాటిపై తీసుకొని పలు కార్యక్రమాలు చేపట్టాలని వారు పేర్కొన్నారు దేశ అభివృద్ధి కోసం నవోదయలో చదువుకున్న ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు తమ నవోదయ విద్యార్థులు పలు సామాజిక సేవారంగంలో ముందు ఉండడం అర్హనీయమని పలువురు పేర్కొన్నారు విద్యార్థులు పాఠశాలల గడిపిన మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తుకు తెచ్చుకొని సంతోషాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్టెకోల శ్రీనివాసరావు డాక్టర్ డి రామకృష్ణారెడ్డి కే శ్రీనివాస్ వెంకట్ రెడ్డి కే మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి మున్సిపల్ పై గులాబీ జెండా ఎమ్మెల్యే సుంకే రవి శంకర్

చొప్పదండి ప్రభాతవార్త, :



అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం లోని ఏకైక మునిసిపాలిటీ చొప్పదండి మునిసిపాలిటీ పై గులాబీ జెండాను ఎగురవేస్తాం అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి పట్టణంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని మాట్లాడారు.. మున్సిపల్ లో కార్యకర్తలు సమన్వయంతో, ఏకతాటిగా కలిసిపోయి 14 వార్డులలో అభ్యర్థుల గెలుపును లక్ష్యంగా చేసుకొని వారిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగబాలు లు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ ,మాజీ జెడ్పిటిసిలు మాచర్ల సౌజన్యవినయ్ కుమార్, ఈవనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు ఆరేళ్ల చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాధురి శ్రీనివాస్, నాలుమాచు రామకృష్ణ, రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి జహీర్, నాయకులు మా ఊరపు మహేష్, పోరండ్ల నితీష్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 29వ తేదీ నుండి మహారాష్ట్ర నాందేడ్ లో జరిగే స్కూల్ గేమ్ ఫెడరేషన్ జాతీయ స్థాయి నెట్ బాల్ (అండర్ 14 ఇయర్స్) విభాగంలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర, బాలికల జట్లకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పిట్టల మమత, బండ ప్రవీణ్ కుమార్ (8వ తరగతి)లు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ విద్యార్థులు ఈ నెల 16 తేదీన ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్ల తరపున పాల్గొని చక్కటి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ ఏ. సత్యనారాయణ అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి లో క్రీడలను ప్రోత్సహిస్తు జాతీయ, రాష్ట్ర క్రీడాకారులను తయారు చేస్తు చొప్పదండి మండలానికి పేరు తెస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణను, మరియు ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను మండల విద్యాధికారి మండల ఎస్జీఎఫ్ చైర్మన్ పి మోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

## మొదటిరోజు 10 నామినేషన్లు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు మొదటిరోజు 10 నామినేషన్లు అధికారులు స్వీకరించారు రెండో వార్డు నుండి ఒక దరఖాస్తు మూడో వార్డు నుండి ఒకటి ఆరవ వార్డు నుండి రెండు ఎనిమిదో వార్డు నుండి ఒకటి పదో వార్డు నుండి రెండు 11వ వార్డు నుండి ఒకటి 12 వార్డు నుండి రెండు నామినేషన్లను అధికారులు స్వీకరించారు శుక్రవారం రోజున భారీ ఎత్తున నామినేషన్లు వేసే అవకాశాలు ఉన్నాయి




## వికలాంగులకు చేతి కర్రలు అందజేత

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం గుడి పేట లో విభిన్న అంగవైకల్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన నలుగురికి బుధవారం కరీంనగర్ ఫాతిమా నగర్ ఆడో రేషన్ సొసైటీ ఆధ్వర్యంలో చేతి కర్రలను సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి అందజేశారు, ఫాతిమా ఆడో రేషన్ సొసైటీ గ్రామాల లో సామాజిక సేవలతో పాటు, అంగవైకల్యం కలిగిన వారికి పరికరాలను అందించడం అభినందనీయమని సర్పంచ్ అన్నారు, కార్యక్రమంలో గొట్టె అనిత నరేష్, వార్డు సభ్యుల తో పాటు హరీష్, గణేష్, లింగారెడ్డి, మల్లయ్య రాజిరెడ్డి, గంగారెడ్డి ,గంగయ్య శంకరయ్య ,రాజు, రాకేష్, మధుసూదన్, సంతోష్, సతీష్, సంజీవ్, సాత్విక్, రాజయ్య పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ భక్తురాలికి అందజేత

మల్యాల/ప్రభాతవార్త




కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఆలయ పరిసరాలలో గాలించగా సెల్ ఫోన్ దొరికింది, దీంతో బుధవారం సంబంధిత భక్తురాలు అప్సర బేగం ను పిలిపించి భక్తురాలకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసుకొని అట్టి సెల్ ఫోన్ అందజేసినట్లు ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

## టెన్త్ విద్యార్థులు జిల్లాలో టాపర్లుగా నిలవాలి

మల్యాల/ ప్రభాతవార్త





రానున్న పదవ తరగతి పరీక్షలలో మల్యాల మండల విద్యార్థులు జగిత్యాల జిల్లాలోనే అత్యధిక మార్కుల సాధించి, జిల్లాలో మల్యాల మండలం టాప్ గా నిలవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు, బుధవారం మల్యాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన మండల స్థాయి టెన్త్ విద్యార్థులకు విజయోస్తు కార్యక్రమంలో మాట్లాడుతూ, టెన్త్ లో కేవలం ఉత్తీర్ణత మాత్రమే కాకుండా, అధిక మార్కుల సాధన లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలని, పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టులలో ప్రత్యేక క్లాసులతో అవగాహన కల్పించాలన్నారు, మండలంలోని అన్ని హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు, కార్యక్రమంలో మల్యాల ఎంఈఓ జయసింహారావు, ఎంపీడీవో స్వాతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం

### - వేములవాడ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఇన్‌ఛార్జి కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూరి చేసిందని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బుధవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా, రిజర్వేషన్ చార్టులు, అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడించారు. వేములవాడలోని 28 వార్డుల కోసం 10 మంది ఆర్ఓలు, 10 మంది ఎఆర్ఓలను నియమించామని, వారికి తగిన శిక్షణ



కూడా ఇచ్చామన్నారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థితోపాటు కేవలం ఇద్దరిని మాత్రమే అనుమతిస్తామని, నిబంధనల ఉల్లంఘన జరగకుండా సిసి కెమరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్కలను అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సీ చంద్రయ్య, ఆర్డీఓ రాధాబాయ్, తహశీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులున్నారు.

## వేములవాడలో కూటికోసం కోటి విద్యలు

### రోజుకు మూడు లీటర్ల గ్యాస్ తాగుతూ విన్యాసాలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

కూటికోసం కోటి విద్యలు అన్నట్లు ఒక్కొక్కరు ఒక్కో విన్యాసాలు చేస్తూ పూట గడుపు కుంటున్నారు. ప్రతిరోజు దాదాపు మూడు లీటర్ల సిలిండర్ గ్యాస్ ను తాగుతూ రకరకాల ఫీట్లు చేస్తూ భక్తుల వద్ద నుండి డబ్బులు అడుక్కుంటూ కాలం వెళ్లదీస్తున్న ఓ వ్యక్తి కథ.... జగిత్యాల జిల్లా కోరుట్ల కు చెందిన సల్మాన్ ఖాన్ అక్కడే కూరగాయల వ్యాపారి దగ్గర పనిచేస్తుంటాడు. చిన్నప్పటినుండి సిలిండర్ గ్యాస్ ను లీటర్ బాటిల్లో నింపుకుంటూ పైపు ద్వారా పీల్చడం అలవాటయింది. క్రమక్రమంగా ప్రస్తుతం మూడు లీటర్ల వరకు గ్యాస్ పీల్చందే తన ఆరోగ్యం కుదుటగా ఉండదని, గ్యాస్ పీల్చినప్పుడు రోడ్డుపై తలకిందులుగా ఆసనాలు వేయడం, చేతి పైనే కిలోమీటర్ల మేర నడవడం, తన ప్రదర్శనను చూసి డబ్బులు





అడుక్కోవడం సర్వ సాధారణ మైంది. తనలాగా గ్యాస్ పీల్చడం చేయొద్దని అంటున్నాడు. తన ప్రదర్శనలను ముఖ్య పట్టణాల్లో, పుణ్యక్షేత్రాల్లో చేసుకుంటూ వెళ్తూ తిరిగి కోరుట్ల వెళ్లి, జీవనం కొనసాగిస్తానని సల్మాన్ ఖాన్ చెబుతున్నాడు. సల్మాన్ ఖాన్ చేసే విన్యాసాలను చూస్తూ భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా పంజాబ్ కేసరి జయంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలోలాలా లజపతి రాయ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు వారి చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాలులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ పంజాబ్ కేసరి గా ప్రసిద్ధి చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు 1865 జనవరి 28న పంజాబ్‌లో జన్మించారన్నారు,ఆర్య సమాజ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, స్వదేశీ ఉద్యమం, బెంగాల్ విభజన వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర పోషించారని, లాల్‌బాల్‌పాల్ త్రయంలో భాగంగా బ్రిటిష్ వస్తువుల బహిష్కరణను ప్రోత్సహించారని, లాల్ బహుదూర్ శాస్త్రి పని పడే ఒక్కో లాటీ బెబ్బ బ్రిటీష్ సామ్రాజ్య శవపేటికకు ఒక్కో మేకు వంటిదని అన్నారు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీ వంటి సంస్థలు



స్థాపించారని, 1928లో సైమన్ కమిషన్ వ్యతిరేక నిరసనలో బ్రిటిష్ పోలీసుల లాఠీఛార్జ్‌లో గాయపడి నవంబర్ 17న మరణించాడన్నారు,ఆయన త్యాగం భగత్ సింగ్‌లాంటి విప్లవకారులను ప్రేరేపించిందని, ఆయన జీవితం ప్రతి భారతీయునికి స్ఫూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి,చింతల హరిష్మా, ఎగోళం మాదవి, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతరను సాంప్రదాయకంగా జరుపుకోవాలి : సీఐ వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనారావుపేట మండలం శివం గనపల్లి గ్రామంలో నిర్వహించే సమ్మక్క సారక్క జాతరను సాంప్రదాయకంగా జరుపుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతరను ఏలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా సాంప్రదాయ పరంగా జరుపుకోవాలని జాతరలో ఎలాంటి మద్యం జూదం చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇస్తే బాధ్యులపై కేసు నమోదు చేస్తామని రాష్ డ్రైవింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడిపితే వారిపై జైలు శిక్ష విధిస్తామని అన్నారు జాతరలో ఎలాంటి అనుమానస్పదమైన వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు

## రుద్రంగి సబ్ స్టేషన్లో నూతన బ్రేకర్ పనులు

**రుద్రంగి ప్రభాత వార్త:**రుద్రంగి సబ్ స్టేషన్ లో జరుగుతున్న నూతన బ్రేకర్ పనులను గ్రామ సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతితో కలిసి కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రుద్రంగి మండల కేంద్రంలోని 33/11 సబ్ స్టేషన్ లో బ్రేకర్ ప్రాబ్లమ్ తో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రైతులు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలపడంతో వెంటనే స్పందించారు. వెంటనే 4 లక్షల 72 వేల రూపాయలతో నూతన బ్రేకర్ ఏర్పాటు కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, మాజీ జెడ్పిటిసి గట్ల మినయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొమురే శంకర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్ ఎన్నిక



**రుద్రంగి ప్రభాత వార్త:** ప్రాథమిక పాఠశాల రుద్రంగి ఆవరణలో జరిగిన ఎస్సీ.ఎస్టి ఉపాధ్యాయ సంఘ నిర్మాణ కార్యక్రమం జరిగినది ఇందులో రుద్రంగి మండల ఎస్సీ.ఎస్టీ సంఘం ఎన్నికల్లో దర్మపురి శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల రుద్రంగి ప్రధానోపాధ్యాయులు సంఘ అద్యక్షులుగా, మామిడి తిరుపతి హనుమాన్ తండా ఉపాధ్యాయులు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా జిల్లా మహిళా ఉపాద్యక్షులుగా పిట్టల పూర్ణిమ, చెదల వరకళ లను ఎన్నుకోవడం జరిగినదని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కటుకూరి ముఖేష్ అన్నారు. అదేవిదంగా నూతన అద్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిఎ ఇస్తూ పి ర్ సి ని వెంటనే ప్రకటించాలని 317 జివో వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తూ వారి స్వంత జిల్లాలకు పంపాలని పెండింగ్ లో ఉన్న ఆర్థిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో రాణించాలి

చందుర్తి ప్రభాతవార్త:



సమ్మక్క సరలమ్మ స్ఫూర్తితో రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు రజిత అన్నారు, చందుర్తి మండలం ఆసిరెడ్డిపల్లి ప్రాథమికోన్నంత పాఠశాలలో సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని విద్యార్థులకు సమ్మక్క చరిత్ర, పోరాటం గురించి వివరించారు,ఈ సందర్భంగా విద్యార్థులు సమ్మక్క సారలమ్మ వేషధారణలో ఆకట్టుకున్నారు, మేడారంలో జరుగుతున్న ఆదివాసి గిరిజన జాతర చరిత్రను, ఆదివాసుల సంస్కృతిని అభినయంతో వివరించడం జరిగింది, మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఆసియాలోని అతిపెద్ద జాతర. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో సమ్మక్క సారలమ్మ ల వీరమరణానికి చిహ్నంగా జరుగుతుందన్నారు, వీరిద్దరూ గొప్ప త్యాగం, వీరత్వం, ఆత్మగౌరవానికి చిహ్నంగా చెప్పుకోవడం జరుగుతుందన్నారు, విద్యార్థులంతా సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ధైర్య సాహసంతో జీవితంలో గొప్పగా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్,అర్చిత, తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు తొలి రోజు 16 నామినేషన్లు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు తొలి రోజు 16 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. మొత్తం 28 వార్డులకు గాను 16 నామినేషన్లు దాఖలవగా, కాంగ్రెస్ 8, బిజెపి 3, బిఆర్ఎస్ 5 నామినేషన్లు వేశారు. గురువారం ఏకాదశి కావడంతో ఎక్కువగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో మంగళవారం మందకోడిగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రతి వార్డులో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ ఉండటంతో టికెట్ల విషయంలో సందిగ్ధత నెలకొంది. పోటీ ఉన్న చోట బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. టికెట్ తమకే వస్తుందన్న ధీమాతో నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు.



మంథని వార్త

# పేదోళ్ల గురించి ఆలోచన చేయని మంత్రి

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త;

అధికారంలోకి వచ్చి 24నెలలు దాటినా పేదోడి గురించి మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన చేయడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము పోచమ్మవాడలో 92ఇండ్లు నిర్మించామని, కూచిరాజ్‌పల్లిలో వందకు పైగా ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పోచమ్మవాడలో నిర్మించిన ఇండ్లను పేదవర్గాలకు కేటాయిస్తే ఆనాడు ఎమ్మెల్యేగా అనేక అడ్డంకులు పెట్టాడని, లోకల్ వాళ్ల లేరంటూ తన సొంత లెటర్ ప్యాడ్‌పై కాంప్లెంట్ చేసినట్లు తెలిపారు. అయినా తాము ఇండ్ల పంపిణీ చేయడా ఎమ్మెల్యే కాంప్లెంట్‌తో 17ఇండ్ల పంపిణీ ఆగిపోయాయని తెలిపారు, తిరిగి అధికారంలోకి వచ్చి 24నెలలు గడుస్తున్నా కట్టి ఉన్న ఇండ్లను పేదలకు ఇవ్వకుండా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. ఇండ్లు లేని పేద వర్గాలను గుర్తించి వారి ఇళ్లు ఇవ్వాలనే



ఆలోచన చేయడం తమ తప్పా అని ఆయన ప్రశ్నించారు. ఓట్ల కోసం తప్ప ప్రజల కష్టాల గురించి ఆలోచనని వ్యక్తి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని అన్నారు. పట్టణ బ్యూటిఫికేషన్ పేరుతో లైట్లు పెడుతున్నారని, అయితే బొక్కలవాగుపై ఒక వంతెనపై లైట్లు పెట్టి మరోవంతెనకు ఇప్పటి వరకు అమర్చలేదన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల నిర్మించారని లైట్లు పెట్టడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు ఉండకూడదనే ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా బియ్యని శివకుమార్

### -నియమించిన మంత్రి శ్రీధర్ బాబు
### -మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన శివకుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మైదంబండ సర్పంచ్ బియ్యని శివకుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయన నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు శివకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని సర్పంచులందరినీ ఏకం చేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుచొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీకి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ఎఎంసి డైరెక్టర్‌లు బోల్నేని బుచ్చం రావు, జాగిరి సమ్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవెన సంపత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ, సర్పంచ్‌లు చిలివేరి జ్యోతి లక్ష్మణ్, మెంగని సమత తిరుపతి, పెగుడ తిరుమల కుమార్, రాపెల్లి రాజయ్య, బొంతల అన్నపూర్ణ ఉపేందర్, గడ్డం రాజేశం, చొప్పరి సంపత్, తాని ప్రభాకర్, ఇండ్ల కృష్ణవేణి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎంపీల సంఘం డివిజన్ అధ్యక్షుడు

**ముత్తారం, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంథనిలో ఆర్ఎంపీల సంఘం మంథని డివిజన్ అధ్యక్షుడు కసివోజ్జల వీరాచారి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని మంథనికి వచ్చిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ఆయన కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కుక్కల చందు తదితరులున్నారు.



## 7వ వార్డు నుండి ఇనుముల విజేత నామినేషన్



**మంథని ప్రభాతవార్త;** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలిరోజు బుధవారం మంథని పట్టణంలోనీ 7వ వార్డు నుండి ఇనుముల విజేత సత్యనారాయణ నామినేషన్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమె తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తాను ఏడవ వార్డు నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా బరిలో నిలిచానని తనకు వార్డు పరిధిలోని ప్రజలు అండగా నిలిచి మద్దతు ప్రకటించి గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్, ఐటిపాముల సదానందం, కాయతోజు సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

### -నిత్యావసరాల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రానికి చెందిన అర్షనపెల్లి రాజకొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం ఆయన దశదిన కర్మలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం, వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తంగెళ్ల దేవేందర్, కార్యదర్శి మేడి శ్రీధర్, కోశాధికారి తమ్మిశెట్టి నవీన్, సోషల్ మీడియా ప్రతినిధి అనుము ప్రశాంత్, ప్రచార కమిటీ కన్వీనర్ గుడికందుల కుమార్, మంథని సుధాకర్, మడిగ అజయ్, విజయ్, అర్షనపల్లి రాజు, కుమార్, మిన్నపురం రమేష్, పరుపాటి దేవేందర్, రాగుల అభిరామ్, ఈర్ల రాజు తదితరులున్నారు.



## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**మంథని ప్రభాతవార్త;** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం మంథని మున్సిపల్ కార్యాలయములో నామినేషన్ స్వీకరణ .నామినేషన్ సెంటర్ ను పరిశీలించిన ఆర్డీవో సురేష్ పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ 2వ ఆర్డినరీ మున్సిపల్ ఎలక్షన్స్ కి షేడ్యుల్స్ భాగంగా సంబందిత వార్డు రిటర్నింగ్ అధికారులు నామనేషన్స్ దరఖాస్తులు స్వీకరించారు. మంథని మున్సిపల్ కార్యాలయములో నామినేషన్ సెంటర్ ఏర్పాటు చేసి 13 వార్డులకు 5 కౌంటర్స్ ఏర్పాటు చేశారు. ఆర్డిఓ వెంట మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.

## సీఎం కప్ క్రీడల వాయిదా: ఎంపీడీఓ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలో నిర్వహించాల్సిన సీఎం కప్2025 మండల స్థాయి క్రీడల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఎంపిడిఓ సురేష్ తెలిపారు. ఈ నెల 28 నుండి జరగాల్సిన పోటీలు, మేడారం జాతరను దృష్టిలో ఉంచుకొని వాయిదా వేసినట్లు తెలిపారు. సవరించిన తేదీల ప్రకారం ఈ నెల 31న శనివారం ఉదయం 9 గంటలకు ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారమ్ జిరాక్స్ ప్రతులతో సకాలంలో హాజరుకావాలని, దీన్ని క్రీడాకారులు గమనించాలని సూచించారు.

## తొలిరోజు 13 నామినేషన్ల స్వీకరణ



**మంథని ప్రభాతవార్త;** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తొలిరోజు బుధవారం మంథని మున్సిపల్ పరిధిలో 13 వార్డుల్లో 13 నామినేషన్ దాఖలు అయ్యాయనీ మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. నామినేషన్ సెంటర్ ను ఆర్డీవో సురేష్, ఎస్సై రమేష్ పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో 13 వార్డులకు గాను నామినేషన్లు స్వీకరించడానికి ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశారు. తొలి రోజు కాంగ్రెస్ పార్టీ నుండి ఐదుగురు అభ్యర్థులు, బీఆర్ఎస్ పార్టీ నుండి ఐదుగురు అభ్యర్థులు, బిజెపి పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు, గుర్తింపు పొందిన పార్టీ నుండి ఒక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. రెండో వార్డ్ నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ , మూడో వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాచిడి రాజు గౌడ్, ఇదే వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, నాలుగో వార్డ్ నుండి మద్దికట్ల స్రవంతి రమేష్, ఐదో వార్డు నుండి బిజెపి సీనియర్ నాయకులు బోయిని నారాయణ, ఆరో వార్డు నుండి ఆల్ ఇండియా నేషనల్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున పోతరవేణ శ్రీలత క్రాంతి కుమార్, ఏడో వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి ఇనుముల విజేత సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నుండి మంథని సంధ్య , ఎనిమిదో వార్డులో బిజెపి పార్టీ నుండి ఎడ్ల మోనిక సాగర్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి మారుపాక నిహారిక, 11వ వార్డు నుండి మాజీ కౌన్సిలర్ వికే రవి, 12వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి గొబ్బూరి మాధురి, 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నుండి మంథని విజయకుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. తొలిరోజే 13 నామినేషన్ రావడంతో మంథని మున్సిపల్ ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి.

## 9వరోజుకి చేరిన భాగవత సప్తాహం




**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో, భాగవత సప్తాహ, ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర, బిరుదాంకితులు, బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ గారిచే, శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం, బుధవారం రోజుతో 9వ రోజు శివపార్వతుల కళ్యాణంతో కార్యక్రమాలు ముగిశాయి. గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం లోని శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను మంగళ హారతులతో, మేళ తాళాలతో క్రిందికి తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించిన వేదికపైకి చేర్చి,,శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీష్ శర్మ, భరత్ శర్మ, రాధాకృష్ణశర్మ, కళ్యాణ క్రతువు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామి విరచించిన మహావిష్ణు స్తోత్రాన్ని గానం చేశారు. రేపల్లె హరికృష్ణ అన్నమయ్య కీర్తన అల ఓ క గా పాడి అందరినీ అలరించారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు. దాదాపు 2000. మంది అన్న ప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో, ఆడ, మగ, 50 మంది సత్య సాయి దేవాలయ సభ్యులు ఈనాటి కార్యక్రమంలో అన్నప్రసాద సేవలో పాల్గొని సేవలందించారు. ఈనాటి కార్యక్రమంలో భాస్కర శర్మ గారికి, వారి సతీమణి, సీతా మహాలక్ష్మి గారికి, వందలాది మంది మహిళలు క్యూ లైన్ లో ఉండి సన్మానాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఆర్యవైశ్యుల అన్నదానం

-ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ప్రభాతవార్త;**మేడారం సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ సిబ్బందికి మంథనిలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత భోజన శిబిరాన్ని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ఆర్యవైశ్య సంఘ సోదరులు ప్రతి సారి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. మేడారం వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బస్సులను అందుబాటులో ఉంచాలని డిపో మేనేజర్ కు సూచించారు.బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు గురించి తెలుసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ , మంథని అధ్యక్షుడు ఎల్లంకి వంశీ , ఆర్టీసీ డిఎం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తొలి రోజు 10 నామినేషన్లు దాఖలు

ధర్మపురి, ప్రభాతవార్త:




ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం తొలి రోజున వివిధ పార్టీలకు చెందిన 9 మంది అభ్యర్థులు 10 నామినేషన్లను దాఖలు చేశారు. ఉదయం వేళలో అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వాటిని పరిశీలించి, స్వీకరించారు. 3 వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా ఇందారపు వాసు నామినేషన్ దాఖలు చేయగా,4 వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బాకీ శేఖర్,7 వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా గుర్రాల సుధాకర్,9 వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా కొంపల పద్మ లు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అలాగే 10 వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థినిగా సంగి సత్తమ్మ, స్వతంత్ర అభ్యర్థిగా ఒడ్నాల మదన్,11 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థినిగా జక్కు పద్మ,13 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చీపిరిశెట్టి రాజేష్, 14 వ వార్డు నుండి బి ఆర్ ఎస్ అభ్యర్థినిగా సంగి రేఖ లు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, రిటర్నింగ్ అధికారులు పడాల రవీందర్, వూటూరి మహేష్, హనుమ సాగర్, ఎలిగేటి కరుణ, బైర్మేని వేణుగోపాల్ లు వాటిని స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించగా సిఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ మహేష్, సిబ్బంది బందోబస్తు. నిర్వహించారు.

## ఫోటోగ్రాఫర్లకు మార్గదర్శకులు తూర్పాటి రాజయ్య

మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ప్రభాతవార్త;**మంథని ప్రాంతంలోని ఫోటోగ్రాఫర్ లకు మార్గదర్శకులుగా తూర్పాటి రాజయ్య నిలిచారని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల మృతి చెందిన తూర్పాటి రాజయ్య కుటుంబ సభ్యులను బుధవారం వారి స్వగృహంలో కలసిన మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సౌమ్యునిగా అందరితో కలుపుకోలుగా ఉండే రాజయ్య మృతి వారి కుటుంబ సభ్యులకే కాకుండా అందరికీ తీరనిలోటని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వారి కుమారులను ఉన్నతమైన స్థానంలో చూడాలని లక్ష్యాన్ని ఆయన కుమారుడు నెరవేర్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజయ్య కుటుంబ సభ్యులు తూర్పాటి సత్యనారాయణ, తూర్పాటి రాము, తూర్పాటి దామోదర్, మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలీ ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ ఎంపీపీ కొండా శంకర్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు శశి భూషణ్, కాచే, ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## 30న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 30న సీఎం కప్ సెకండ్ ఎడిషన్ మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సీఎం కప్ సెలక్షన్స్ పై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు తమ వెంట రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆన్లైన్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఉదయం 10 గంటలకు బుగ్గారం హైస్కూల్ పిడి అరుణ్ కుమార్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. మండల స్థాయి లో కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ మరియు ఇతర క్రీడా సెలక్షన్లు నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు అరుణ్ కుమార్ పిడి సెల్ నెంబర్ 9492210441 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, సి ఆర్ పి పురుషోత్తం పాల్గొన్నారు.

## సీఎం కప్-2026 ఏర్పాట్లపై సమావేశం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



సీఎం కప్-2026 కార్యక్రమంలో భాగంగా బుదవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పీఈటీలు , పీడీలు లకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రవీందర్రావు మాట్లాడుతూ, సీఎం కప్-2026 కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు ఈ నెల 30వ తేదీన గొల్లపెల్లి బాయ్స్ హై స్కూల్‌లో సెలక్షన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్న క్రీడాకారులు తప్పనిసరిగా జనవరి 30వ తేదీన తమ రిజిస్ట్రేషన్ ఐడి జిరాక్స్‌తో పాటు హాజరుకావాలని సూచించారు. ఈ సెలక్షన్ల ద్వారా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీఎం కప్ విజయవంతమైన నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలగిరి రవీందర్రావు, ఎంఈఓ చెరుకు రాజన్న, ఎంపీఓ ప్రదీప్,పి ఇ టి, పిడి లు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు చొక్కాల రాము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పండుగ సునీత,గౌరవేణి శ్రీవాణి,కుడుముల రేణుక, చింతమడక కళ్యాణ్,చొప్పరి భూమయ్య,గొడుగు విట్టల్,గూడెల్లి స్వప్న,జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం, పధాన కార్యదర్శి నరేష్,ఎలవేణి రమేష్,కంకటి ప్రభాకర్, కనుకయ్య, బాలరాజు,కొమ్ముల నరసింహం, రాజశేఖర్, పర్శురాములు, నాగరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ బరిలో బహుజన సమాజ్ పార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేస్తాం

మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్

మంథని ప్రభాతవార్త;

మంథని మున్సిపల్ ఎన్నికల బరిలో బీఎస్పీ పార్టీ ఉంటుందని మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ స్పష్టం చేశారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో బీ.ఎస్.పి పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెహన్జి మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుండి పోటీ చేస్తున్నామని ఆయన వివరించారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం కల్పిస్తామని, కచ్చితంగా మంథని మున్సిపల్ ఎన్నికల్లో బీ.ఎస్.పి విజయం సాధించడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. బహుజనులకు అధికారం రావాలంటే బీఎస్పీ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. బహుజనల తరఫున పోరాటం చేసే ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. సామాజిక న్యాయం జరగాలంటే బీఎస్పీ అభ్యర్థులను ఆశీర్వదించి మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, రామగిరి మండల అధ్యక్షుడు రేణికుంట్ల మల్లేష్, మంథని నియోజకవర్గ కార్యదర్శి కోటపర్తి చంద్రశేఖర్, రామగిరి మండల ఉపాధ్యక్షుడు సదానందం, బీఎస్పీ జిల్లా ఇన్చార్జి పేగ నరేష్, నాయకులు సుదర్శన్, ఐదవ వార్డ్ అభ్యర్థి దాసరి కుమార్, రెండవవాడు అభ్యర్థి నూకల అరుణ్ , తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్‌ల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించాలి

## -రెండేళ్లలో వెయ్యి కోట్లతో అభివృద్ధి
## -మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

మున్సిపల్‌ల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మున్సిపల్ ల పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. బుధవారం పట్టణానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఐల రమేష్ తన భారీ అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రులు ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ముందుగా పట్టణంలో ద్విచక్ర వాహన, మహిళలతో బాణాసంచా పేలుస్తూ భారీ ర్యాలీ స్థానిక ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో పెద్దపల్లిలో 63 కోట్లు సుల్తానాబాద్ 15 కోట్లా రూపాయలతో మున్సిపాలిటీలలో అభివృద్ధి పరిచమని తెలిపారు పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు సుల్తానాబాద్ చెరువు ప్రాంతానివి ఎనిమిది కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాంచేందుకు ఎమ్మెల్యే నిర్విరామ కృషి చేశారని పేర్కొన్నారు. టూరిజం మంత్రి కృష్ణారావు ఈ ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా మార్చేందుకు సహకరిస్తున్నారని చారిత్రాత్మక కట్టడాలైన రామగిరి కీల తో పాటు అనేక చారిత్రాత్మక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి పరిచేందుకు మంత్రి ప్రత్యేక చొరవ చూపెడుతున్నారని అన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని భ్రష్టు పట్టించారని ప్రస్తుతం ఉన్న శాసనసభ్యులు విజయ రమణారావు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, సారయ్య గౌడ్, సాయిరి మహేందర్,ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, బిరుదు సమత కృష్ణ, ఊట్ల వరప్రసాద్, ముత్యాల రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు, పెగడ పరుశురాములు, గరిగే శ్రీనివాస్, గాదాసు రవీందర్, కరుణాకర్, చింతల సునీత రాజు, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి 'పుర' రాజకీయం

- ఉత్కంఠ రేపుతున్న బిఫారాల సస్పెన్స్
- నాయకుల నడక.. నామినేషన్ల తడక... పెద్దపల్లిలో మున్సిపల్ వేడుక
- గుమ్మం దాటని బిఫారాలు.. గుండెల్లో గుబులు రేపుతున్న జాప్యాలు
- టికెట్ల వేట.. తిరుగుబాటు బాట: గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట !
- అంతిమ ఘడియల్లో అభ్యర్థుల ఖరారు: పార్టీల ఆలస్యం ఎవరికి లాభం ?

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన పెద్దపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల రాజకీయం క్లైమాక్స్‌కు చేరుకుంది. 36 వార్డుల పరిధిలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతుండగా, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మాత్రం 'సస్పెన్స్ థ్రిల్లర్'ను తలపిస్తోంది. నామినేషన్లకు మరో రెండు రోజులు గడువుండగా పార్టీలు తమ పూర్తిస్థాయి జాబితాలను ప్రకటించక పోవడంతో ఆశావహుల పరిస్థితి 'అగమ్యగోచరం'గా మారింది.

### ముగిసిన తొలిరోజు: 52 నామినేషన్లు

బుధవారం నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభమయ్యింది. ఇందులో కాంగ్రెస్ నుంచి 26, బిజెపి నుంచి 10, బిఆర్ ఎస్ నుంచి 10, ఎఐఎంఐఎం నుంచి 1 నామినేషన్ దాఖలు అయ్యింది. బిఫారాల కోసం పార్టీ ఆఫీసుల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్న నేతలు, గడువు ముగిసేలోపు టికెట్ దక్కుతుందో లేదో అన్న ఉత్కంఠలో ఉన్నారు. మరో రెండు రోజులే సమయం ఉండటంతో గురు, శుక్రవారాల్లో నామినేషన్ల జాతర కొనసాగే అవకాశం ఉంది.

### పార్టీల లెక్కలు.. ఆశావహుల తిరుగుబాట్లు!

కాంగ్రెస్‌లో సందిగ్ధత: అధికార పార్టీ కావడంతో ఇక్కడ పోటీ తీవ్రంగా ఉంది. ఇప్పటికే కొందరిని ప్రకటించినా, మిగిలిన స్థానాల్లో సామాజిక సమీకరణాలు, గెలుపు గుర్రాల వేటలో అధిష్టానం తలమునకలైంది.

### బీఆర్ ఎస్, బీజేపీ వ్యూహం:

ప్రతిపక్ష పార్టీలు 'వేచి చూసే ధోరణి'ని అవలంబిస్తున్నాయి. కాంగ్రెస్‌లో అసమ్మతి రాగం వినిపించే అభ్యర్థులను తమ వైపు తిప్పుకోవాలని, చివరి నిమిషంలో జాబితాలు విడుదల చేసి ప్రత్యర్థులను దెబ్బకొట్టాలని చూస్తున్నాయి.నామినేషన్ల గడువు ముగింపు దశకు చేరుకున్నా పార్టీల జాబితాలు తేలకపోవడంతో క్షేత్రస్థాయిలో నాయకుల నడక.. నామినేషన్ల తడక అన్నట్లుగా మారింది. ఒకవైపు అధిష్టానం పిలుపు కోసం ఎదురుచూస్తూనే, మరోవైపు ముహూర్తాలు దాటిపోతున్నాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారుపెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులకు సంబంధించి బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, అభ్యర్థుల ఎంపికపై పార్టీలు ఇంకా కుస్తీ పడుతూనే ఉన్నాయి. తమకే టికెట్ దక్కుతుందన్న ధీమాతో ప్రచారం చేసుకుంటున్న నాయకులకు, బిఫారాల కేటాయింపులో జరుగుతున్న జాప్యం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఒకవైపు సమయం మించిపోతుండటం, మరోవైపు ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలు నేతలను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయిపెద్దపల్లి మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకోవడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఒకవైపు ఆశావహులు టికెట్ల వేటలో నిమగ్నమవ్వగా, టికెట్ దక్కని నేతలు తిరుగుబాటు బాట పడుతున్నారు. మరోవైపు, ఏ వార్డులో ఎవరిని నిలబెడితే విజయం వరిస్తుందోనని గెలుపు గుర్రాల కోసం పార్టీలు వేట మొదలుపెట్టాయి. మున్సిపల్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రహసనం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

### 'రెబల్ సెగ.. పార్టీలకు ముచ్చెమటలు!

టికెట్ దక్కని పక్షంలో వెనక్కి తగ్గేది లేదని, స్వతంత్ర అభ్యర్థులుగానైనా బరిలో నిలుస్తామని చాలామంది నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రతి వార్డులో కనీసం ఇద్దరు ముగ్గురు గట్టి పోటీదారులు ఉండటంతో, పార్టీలు ఎవరిని ఎంపిక చేసినా మిగిలిన వారు 'రెబల్ గా మారే ప్రమాదం పొంచి ఉంది. ఇది ప్రధాన పార్టీల గెలుపోటములను తలకిందులు చేసే అవకాశం ఉంది.

### నిర్ణయాత్మక శక్తిగా మహిళా ఓటర్లు

ఈసారి పెద్దపల్లి పురపాలక ఎన్నికల్లో మహిళా ఓటర్లే కింగ్ మేకర్లు కానున్నారు. మొత్తం ఓటర్లు 43,789 కాగా, మహిళా ఓటర్లు 22,127, పురుష ఓటర్లు 21,660, ఇతరులు ఇద్దరు ఉన్నారు. మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే 467 ఎక్కువగా ఉండటంతో, అన్ని పార్టీలు మహిళా సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపైనే తమ ప్రచార అస్త్రాన్ని ఎక్కుపెడుతున్నాయి.

36 వార్డుల్లో సత్తా చాటి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునేది ఎవరు? అసమ్మతి సెగలను పార్టీలు ఎలా చల్లారుస్తాయి? స్వతంత్రుల జోరు ఎలా ఉండబోతోంది? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం దొరకాలంటే ఫిబ్రవరి 13 వరకు వేచి చూడాల్సిందే!

# మొదటి రోజున 20 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు

**సిరిసిల్ల అర్బన్ , జనవరి 28, ప్రభాత వార్త:**

అభ్యర్థుల వివరాలుసిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి రోజు న రోజున వివిధ వార్డుల నుండి 18 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఎన్నికల అధికారికి సమర్పించారు. పార్టీ టికెట్లను ఆశిస్తున్న ఆశావాహులు పెద్ద ఎత్తున నామినేషన్ పత్రాలను వెంటపెట్టుకొని వెళ్ళగా, అందులోని కొంత మంది అభ్యర్థులు వివిధ వార్డుల వారిగా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.అందులో వార్డుల వారిగా 2వ వార్డు: నుండి మడుపు కవిత 3వ వార్డు నుండి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి 9వ వార్డు నుండి టేకు సంధ్య 12వ వార్డు నుండి సూర నిర్మల మరియు మొగిలి సుధాకర్13వ వార్డు నుండి బోగ వెంకటేశం,16వ వార్డు నుండి గుడ్ల శ్రీనివాస్18వ వార్డు నుండి గడ్డం చంద19వ వార్డు నుండి అన్నారం శ్రీనివాస్ 20వ వార్డు నుండి ఆడెపు మహేందర్ 29వ వార్డు నుండి గెంత్యాల శ్యామల 30వ వార్డు: నాగుల రూప నుండి 32వ వార్డు నుండి కూరపాటి శ్రీశైలం 33వ వార్డు నుండి కొండ వర్షిణి 34వ వార్డు నుండి దార్ల సందీప్ 36వ వార్డు నుండి కల్లూరి రేణుక 38వ వార్డు నుంచి రిక్కుమల్ల రజిత మరియుమంచే రేణుక లు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.



# కనుమరుగవుతున్న గుట్టలు.. మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు?

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**




జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు కల్లెడ జాబితాపూర్ నర్సింగాపూర్ గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. గ్రామాలకు ఒకప్పుడు ప్రకృతి వనరులుగా కళకళలాడిన కొండలు గుట్టలు ప్రస్తుతం అవి అక్రమ మట్టి వ్యాపారుల చేతుల్లో క్రమంగా కనుమరుగవుతున్నాయి.జేసీబీలను ఉపయోగిస్తూ పగలు రాత్రి తేడా లేకుండా గుట్టల్ని తవ్వి మట్టిని అక్రమంగా తరలించి ఒక్కో ట్రాక్టర్ 1200 రూపాయలు చొప్పున అమ్ముకుంటూ మట్టి మాఫియా కోట్లకు పడగలెత్తుతున్న,రెవెన్యూ, మైనింగ్ తదితర సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులపై పగడ్బందీ ప్రణాళికతో కేసులు నమోదు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శలు ఉన్నాయి.ప్రభుత్వ భూమిలోని సహజ వనరులను నాశనం చేస్తూ, ప్రకృతికి నిలయమైన కొండలు,గుట్టలను తవ్వి సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీని వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడమే కాకుండా భవిష్యత్ తరాలకు ముప్పుగా మారుతోందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని స్పందించి అక్రమ మట్టి వ్యాపారుల ఆగడాలను కట్టడి చేసి పర్యావరణాన్ని కాపాడాలని సమీప గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



2027లో గోదావరి పుష్కరాలు జరుగనున్న నేపథ్యంలో పుష్కరాలను పకడ్బందీగా నిర్వహించే క్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ లు సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జగిత్యాల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ తెలంగాణలో 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలకు సంబంధించి గోదావరి ప్రవహించే జిల్లాల్లో పుష్కరాలకు సంబందించిన ఏర్పాట్లలో భాగంగా పుష్కర ప్రదేశాలను టైర్1,టైర్2,టైర్3లుగా విభజించి వాటికనుగుణంగా వ్యూహాత్మక ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.చేపట్టబోయే పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, ఈ ఈ పి ఆర్,ఈఈఆర్అండ్ బి,ఈఈ ఆర్ డబ్ల్యు ఎస్, ధర్మపురి ఆలయ ఈవో, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరుస్తున్న ఐలాండ్

**ప్రభాతవార్త-కోనరావుపేట:**

కోనరావుపేట మండలంలోని మల్కాపేట రిజర్వాయర్ ఐలాండ్ ను తలపిస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తుంది. శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణం, పక్కనే ఉన్న రిజర్వాయర్ అందాలు భక్తులకు పిక్నిక్ స్పాట్గా మారాయి. గుట్ట చుట్టూ నీరు ఉండటంతో ఒక అందమైన ఐలాండ్ వలె పర్యాటకులకు దర్శనమిస్తోంది. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరగడంతో రిజర్వాయర్ ను చూసేందుకు వచ్చే వారి సంఖ్య కూడా పెరుగుతోంది మల్కాపేట రిజర్వాయర్ పర్యటక కేంద్రం చేసి ఐర్లాండ్ లాగా ఉన్న ఈ గుట్టను ఆహ్లాదకరంగా మార్చాలని పర్యటకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు



## జెడ్పీఎస్ భీమారం స్కూల్ కంప్లెక్స్ సమావేశంలో విద్యా పురోగతిపై సమీక్ష

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌లో బుధవారం నిర్వహించిన స్కూల్ కంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) శ్రీ యల్లా మధుసూదన్ రెడ్డి గారు విద్యా బోధనలో జరుగుతున్న పురోగతిని సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సమావేశంలో బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల ఫలితాలు, విద్యార్థుల అభ్యాస స్థాయిలు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా వ్యూహాలు, తరగతుల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగంపై ఎం.ఈ.ఓ గారు చర్చించారు. ప్రతి పిల్లవాడికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కొత్త పద్ధతులు అవలంబించాలని సూచించారు. అలాగే రాబోయే 3వ తరగతి నీలిళీ మాక్ టెస్ట్ నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 26, 2026న జరగనున్న నేపథ్యంలో, ఉపాధ్యాయుల మధ్య ఆలోచనల మార్పిడి, ఉత్తమ బోధనా పద్ధతులపై చర్చ జరిగింది. స్కూల్ కంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీ జి. వేంకట రామణ గారు, కంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు మరియు ఉపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థుల అభ్యాసాభివృద్ధిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## మొదటి రోజు ఏడు నామినేషన్లు దాఖలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదటి రోజున మొత్తం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. 33 వార్డులకు గానూ 7 నియమినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవిల ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది. మొదటి రోజు 29వ వార్డు నుండి యాటం పద్మ, 10వ వార్డు నుండి దాసరి సునీత, 11వ వార్డు నుండి దాసరి రాజశేఖర్, 19వ వార్డు నుండి ఏ.ఏ. నయీం, 31వ వార్డు నుండి పెండం గణేష్, 24వ వార్డు నుండి శీలం జయలక్ష్మి ్మ, 16వ వార్డు నుండి బలిజ రాజిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

## ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి

**నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలనీ, నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. కోరుట్ల మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓలు జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వనం నుండి జనంలోకి వచ్చిన సారలమ్మ

**భక్తులకు కొంగుబంగారమై దర్శనం**

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త:

మండలంలోని వెంచరామి, కాల్వపల్లి మానేరు వాగు ఒడ్డున వెలసిన పూరేడు గుట్ట జాతర కు జనం వేలాదిగా తరలివస్తున్నారు. భక్తులకు కొంగుబంగారమై వరాలిచ్చే హల్లుల కోసం భక్తులు వేలాదిగా తరలివచ్చి వేంచేసి ఉన్నారు. వనం నుండి జనంలోకి సారలమ్మ ప్రత్యేక పూజలు అందుకొని 6:30 గంటలకు పూరేడు గుట్ట జాతరకు డప్పు చప్పుల మధ్య గద్దెలకు చేరారు. ఇప్పటికే జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతర కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలను మెరుగుపరిచారు. సుమారు లక్ష మంది వరకు జాతరకు వచ్చి అమ్మవార్లకు తమ మొక్కులు ప్రతి ఏటా సమర్పించుకుంటారు. సారలమ్మ రాకతో భక్తులు పులకరించి పోయారు. పూరేడు గుట్ట జాతరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల నుండి ప్రతి ఏటా వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవార్లకు ముక్కులను సమర్పించుకుంటారు. భక్తుల సంఖ్య ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉందని కమిటీ చైర్మన్ నాయని స్వామి తెలిపారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరుగుతున్న ఆర్టీసీ బస్సు సర్వీసులు

. చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త:



మండల కేంద్రం నుండి మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు తరలిపోతున్నాయి. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్ కౌంటర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం ప్రారంభించిన విషయం తెలిసిందే, ఇప్పటికే ఆర్టీసీ కౌంటర్ నుండి 17 బస్ సర్వీసులలో భక్తులు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లాయి. ఇంకా ఏడు బస్సులు కౌంటర్ వద్ద అందుబాటులో ఉన్నట్లు కౌంటర్ ఇన్చార్జీలు సాధానంద కుమార్, కేకే స్వామిలు తెలిపారు. ఆర్టీసీ బస్సు సర్వీసులోనే సురక్షి త ప్రయాణం అని, భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా, ఆర్టీసీ బస్సు సర్వీసులలో ప్రయాణించాలని వారు కోరారు. కార్యక్రమంలో కే శ్రీనివాస్, వి లక్ష్మీ ్మనారాయణ, బి రవీందర్, ఏం సారయ్య, పి సతీష్, నరసింహ రాములు, యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఎం జె ఎస్ మండల అధ్యక్షుడిగా నదునూరి రాజకుమార్

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త :



మండల మాదిగ జాగృతి సంఘం మండల అధ్యక్షుడిగా నద్దునూరి రాజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మాదిగ జాగృతి సంఘం జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం చిట్యాల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దాసారపు సృజన్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా నేరెళ్ల రమేష్, కండె రమేష్ , కార్యదర్శి గా మట్టేవాడ కుమార్, కోశాధికారిగా రత్న రమేష్, కార్యవర్గ సభ్యుడుగా పర్లపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మాదిగ జాగృతి సంఘం మాదిగల సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో మాదిగ సమాజాన్ని ఉన్నతీకరించుకోవడం కోసం నిర్మాణం చేయడం జరుగుతుందని జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ అధ్యక్షులు కమిటీ నాయకులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు బాధ్యత ఇచ్చి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు, మాదిగ జాగృతి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్ ఎం జె ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మారాథోన్ రన్నర్ పిల్లి రాజు ను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

ఇటీవల ముంబై, కోల్‌కతా, ఢిల్లీ నగరాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి మారాథోన్‌లలో పాల్గొనితన ప్రతిభతో మెడల్స్ సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఇటీవల నిర్వహించిన ముంబై మారాథోన్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పాల్గొన్నారని, ఇది ఆసియాలోనే అతిపెద్ద మారాథోన్‌గా గుర్తింపు పొందిందని పిల్లి రాజు తెలిపారు. పోలీస్ అధికారుల ప్రోత్సాహంతో దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక మారాథోన్‌లలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమారెడ్డి.**

**రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.**

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త:

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ రూపొందించిన క్యాలెండర్, మండల శాఖ స్టిక్కర్ క్యాలెండర్లను ఎంఈఓ కోడెపాక రఘుపతి ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు



బొమ్మ రాజమోళి, దాసరపు రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న పార్లమెంటు ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం జయశంకర్ జిల్లా జిల్లా శాఖ రూపొందించినటువంటి జిల్లా క్యాలెండర్ను మరియు చిట్యాల మండల శాఖ స్టిక్కర్ క్యాలెండర్ ను చిట్యాల మండల విద్యాశాఖ అధికారి శ్రీ కోడేపాక రఘుపతి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ బొమ్మ రాజమోళి మరియు దాసారపు రాజయ్య గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి నీలిమా రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలని, సి పి ఎస్ ను రద్దు చేసి, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంట్ ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయంగా మైనింగ్ మూసివేత

జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షి ంచాలి

మైనింగ్ ఆదాయంలో 25 శాతం స్థానిక అభివృద్ధికే

మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో డీఎంఎఫ్టీ నిధులతో ఉచిత సోలార్ ప్యానెల్స్

కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి...

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

పర్యావరణ సంరక్షణే లక్ష్యంగా ఖనిజాల మైనింగ్ ముగిసిన అనంతరం మైనింగ్ మూసివేత (మైన్ క్లోజర్) కార్యక్రమాన్ని శాస్త్రీయంగా చేపట్టాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో మైనింగ్ శాఖపై సమీక్ష నిర్వహించిన కేంద్ర మంత్రి, మైనింగ్ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతోందన్న ప్రజాభిప్రాయాన్ని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ క్లోజర్‌ను సక్రమంగా అమలు చేస్తే ఖనిజ తవ్వకాల తర్వాత కూడా ఆ ప్రాంతాలు మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయని చెప్పారు. మైనింగ్ క్లోజర్‌కు ముందు, తర్వాత పరిస్థితులు స్పష్టంగా కనిపించేలా ఫోటోగ్రాఫిక్ రికార్డు నిర్వహించాలని సూచించారు. మైనింగ్ ముగిసిన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, పారిశ్రామిక ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు, గ్రీన్ ఎనర్జీ, పర్యాటక రంగ అభివృద్ధి వంటి అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో 25 శాతం నిధులను స్థానిక ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలన్నారు. డీఎంఎఫ్టీ నిధులను మైనింగ్ క్లోజర్, రహదారి కనెక్టివిటీ, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ఉపయోగించాలని సూచించారు. ఛత్తీస్‌గఢ్‌లోని ఒక జిల్లాలో డీఎంఎఫ్టీ నిధులు రూ.3,480 కోట్ల వరకు ఉన్నాయని,




ఇలాంటి నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఇళ్లపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, లబ్ధిదారుల వాటాగా డీఎంఎఫ్టీ నిధులను వినియోగించేలా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ గ్రామాల్లో ప్రజలకు ఉచిత విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇకపై నూతన మైనింగ్ ప్రణాళికలు రూపొందించే దశలోనే మైనింగ్ క్లోజర్‌తో పాటు పర్యాటక అభివృద్ధి కార్యాచరణను కూడా చేర్చనున్నట్లు మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా 147 మైన్స్‌ను గుర్తించగా, గత ఏడాది 24 మైన్స్‌ను శాస్త్రీయంగా మూసివేశామని, రాబోయే మూడేళ్లలో మిగిలిన మైన్స్‌ను కూడా క్లోజర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రతి జిల్లాలో మైన్స్ మూసివేతకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూకలమర్రిలో ఉత్సాహంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు



**ప్రభాతవార్త వేములవాడ రూరల్**

నూకలమర్రి గ్రామంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. బుధవారం పోటీలలో భాగంగా ఖోఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో అబుభాకర్, ఏఎస్ఐ బాపురెడ్డి, కార్యదర్శి వెంకటేష్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషన్, పిఈటీలు రమేష్, జ్యోతి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్రగాయాలు

వేంకట్రావుపేటలో ఘటన

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ అతివేగంగా వెళ్లడంతో అదుపు తప్పి చెట్టుకు ఢీ కొనగా డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన కోనరావుపేట మండలంలోని వేంకట్రావుపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని మూలవాగు నుండి ఇసుకను తీసేందుకు అధికారులు అనుమతి ఇవ్వగా కుమ్మరి నవీన్ అనే వ్యక్తి మల్కపేట గ్రామానికి ఇసుకను తరలిస్తున్నాడు. ఇదే తరుణంలో ట్రాక్టర్‌ను లోడ్ చేసుకుని అతివేగంగా వెళ్లడంతో గ్రామశివారులో ట్రాక్టర్ రోడ్డుపై నుండి అదుపు తప్పి ప్రక్కనే ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టింది. దీంతో డ్రైవర్ కుమ్మరి నవీన్ ఇంజన్ ముందు భాగంలో ఇరుక్కు పోగా కాలుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు నవీన్‌ను చికిత్స నిమిత్తం వేములవాడలోని ఓ ప్రైవేటు దవాఖనకు తరలించారు.

## కాశీ విశ్వనాథ్ గంగా నదిలో బిఆర్ఎస్ జెండా.

అభిమానం చాటుకున్న యువత

**ఓదెల, ప్రభాతవార్త:**




ఓదెల మండలంలోని హరిపురం గ్రామ బిఆర్ఎస్ యువ నాయ కులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాశి విశ్వనాథ్ సన్నిధిలోని గంగా నదిలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మిద అభిమానంతో ఆలాగే తెలంగాణ తెచ్చిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసినట్లు హరిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు జంగం సతీష్ యాదవ్ జంగం రాజకుమార్ గుండేడి వినయ్ గంధం మనీష్ కడిగిరెడ్డి రాజ్ కుమార్ రోహిత్ ఒక ప్రకటన తెలిపారు

## నర్సరీ పనులను పరిశీలించిన ఎంపీడీవో శైలజ రాణి

**రామగిరి, ప్రభాతవార్త:**



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో 202526 సంవత్సరానికి సంబంధించి నర్సరీ పనులను ఎంపీడీవో శైలజ రాణి బుధవారం పరిశీలించారు. మొక్కల పెంపకం కోసం బ్యాగ్ ఫిల్లింగ్ చేసేటప్పుడు మట్టిలో ఎరువులు కలిపి నింపాలని, ఒక వరుసకు వెయ్యి బ్యాగులు ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో కొత్తగా నిర్మించిన గోట్ షెడ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మహేష్, పంచాయతీ కార్యదర్శి భుఖ్య ప్రేమలత, ఈసీ మోనిక, టీఏ అఖిల, కుంట కుమార్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధుకర్

**రామగిరి, ప్రభాతవార్త:**



రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. లద్నాపూర్ గ్రామానికి చెందిన నరివెద్ది వెంకటి, పేరపల్లికి చెందిన తీకుట్ల లక్ష్మి, గొల్లపల్లికి చెందిన మోనారి రాధమ్మ ఇటీవల మరణించగా.. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పూదరి సత్యనారాయణ గౌడ్, శంఖేషి రవీందర్, తాటికొండ శంకర్, మేకల సంపత్ యాదవ్, కాపరబోయిన భాస్కర్, బొమ్మగాని అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరలో సేవా సమితి దర్శనం

చీరలు, గాజులు సమర్పించిన ఆర్జీ-1 ఏరియా

సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరి నది పరివాహక ప్రాంతంలోని కోల్‌బెల్ట్ వంతెన సమీపంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరలో ఆర్జీ-1 ఏరియా సేవా అధ్యక్షురాలు శల అనిత లలిత్‌కుమార్ సింగరేణి సేవా సమితి సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు చీరలు, సారెలు, గాజులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముడుపులు చెల్లించి భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకున్నారు. అనిత లలిత్‌కుమార్ మాట్లాడుతూ.. స్థానిక రామగుండం శాసనసభ్యుల ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా సహకారంతో జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు



చేపట్టినట్లు తెలిపారు. జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్ల కృప పొందాలని ఆకాంక్షించారు. అమ్మవార్ల ఆశీస్సులతో ఆర్జీ-1 ఏరియాలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. అనంతరం సేవా సభ్యులందరికీ అమ్మవార్ల దర్శనం చేయించిన అనంతరం ప్రతి సేవా మహిళకు గాజులు కొనిచ్చి, భోజన ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరీ భీనాసింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, స్వరూప, అంజలి, సునీతతో పాటు సేవా సభ్యులు సత్యవతి, రమాదేవి, సునీత, లత, అంజలి, శ్రుతిమ, వనిత, సుజాత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

## మంత్రి పరామర్శ

**రామగిరి, ప్రభాతవార్త:**

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం తండ్రి కండె మల్లయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబానికి తాము అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో గంట వెంకట రమణారెడ్డి, తోట చంద్రయ్య, సర్పంచ్ వనం రామచంద్ర రావు, ఆరెల్లి కొమురయ్య గౌడ్, ఎల్లె రామ్మూర్తి, ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్, ముస్త్రాల శ్రీనివాస్, పుల్లెల కొమురయ్య, అడ్డూరి ప్రవీణ్, ధర్మల వెంకటేష్, కనవేణ సది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ కు దరఖాస్తులు ఆహ్వానం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

2026 27 విద్యా సంవత్సరానికి, తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి లో ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్మిషన్ పొందడానికి ఎంట్రెన్స్ ఎగ్జామ్ కోసం అప్లై చేసుకోవడానికి, జనవరి 28వ తారీకు నుంచి ఫిబ్రవరి 28వ తారీకు వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు అని అలాగే ఆరో తరగతిలో కొత్త గా అడ్మిషన్ కోసము మరియు 7, 8,9,10, తరగతిలో మిగిలి ఉన్న సీట్లలో అడ్మిషన్ కోసము ఆన్లైన్ లో అప్లై చేసుకుని ఎగ్జామినేషన్ ద్వారా, మోడల్ స్కూల్లో అడ్మిషన్ పొందవచ్చు అని, స్కూల్ తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి ప్రిన్సిపల్ గండు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

## బిజెపి అభ్యర్థిగా బొడ్ల రమేష్ నామినేషన్ దాఖలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ బుధవారం నామినేషన్ పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లు కృషి చేస్తారని తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు రాహుల్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు.!!ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.!!ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం, మీడియా సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. 1800 233 1495 అందుబాటులో ఉంటుందని వివరించారు. పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, నామినేషన్ పత్రాలు పూర్తిగా నింపాలని,!!తమ పూర్తి సమాచారాన్ని నింపాలని తెలిపారు. ప్రచార వాహనాలు, లౌడ్ స్పీకర్, సభలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులకు మున్సిపల్ కమిషనర్, పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రతి పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయానికి సంబంధించి వివరాలను సంబంధిత అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. నామినేషన్లు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు ఈ నెల 30వ తేదీ వరకు తీసుకుంటారని వెల్లడించారు. ఆయా మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నామినేషన్ ఫారాలు, ఇతర అన్ని వివరాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. వ్యయానికి సంబంధించి వివరాలను సహాయ ఎన్నికల వ్యయ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి, అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.ఈ సమావేశంలో నోడల్ అధికారులు గీత, నవీన్ కుమార్, ప్రవీణ్, అన్సార్, భారతి ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పగిడిద్దరాజుకు ఘన స్వాగతం పలికిన పసర గ్రామ వాసులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గంగారం మండలం,పోనుగుండ్ల నుంచి సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరిన పగిడిద్దరాజు లక్షీ ్మపురం గ్రామానికి చేరుకున్నారు. ఆ క్రమంలో మెద్దులగూడెం పసర గ్రామాల మీదుగా మేడారానికి తరలి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామ గ్రామాన ప్రజలు ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున కదిలి వెళ్లి స్వాగతం పలికారు. డప్పు చప్పులతో శివసత్తుల పూనకాల మధ్య పగిడిద్దరాజుకు ఆప్యాయ స్వాగతం పలికారు.

## సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసిన బీఆర్ఎస్

18 మంది అభ్యర్థుల ను ప్రకటించిన

బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:




సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బిఆర్ ఎస్ వి డుదల చేసింది. బుధవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో బిఆర్ ఎస్ తొలి జాబితాను మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమా విడుదల చేశారు. మూడవ వార్డుకు జిందం కళా చక్రపాణి, 5వ వార్డుకు దార్ణం అరుణ లక్ష్మీనారాయణ, 8వ వార్డుకు లింగంపల్లి, భాగ్యలక్ష్మి సత్యనారాయణ, 13వ వార్డుకు బుర్ర నారాయణ రాజు, 16వ గుడ్ల శ్రీనివాస్, 17వ వార్డుకు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్, 21వ వార్డుకు ఎలుక వెంకటేశం, 9వ వార్డుకు దొంతినేని కళ్యాణి అశోక్ రావు, 24వ వార్డుకు బూర మల్లికార్జున్, 27వ వార్డుకు, కాసర్ల పద్మ, 28వ వార్డుకు అడిచర్ల రూప సాయి కృష్ణ, 29వ వార్డుకు గంట్యాల శ్యామల శ్రీనివాస్, 30వ వార్డుకు మంచ రేణుక శ్రీనివాస్, 35వ వార్డుకు బత్తుల వనజ, 36వ కల్లూరి రేణుక రాజు, 39వ వార్డుకు ఆకుల స్వప్న కృష్ణ, 12వ వార్డుకు మొగిలి రాజు, 32వ వార్డుకు సయ్యద్ అక్రమ్ లు పోటీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు చీటీ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు చొక్కాల రాము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక ఎన్నికల్లోఇటీవల గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోసర్పంచులు పండుగ సునీత,గౌరవేణి శ్రీవాణి,కుడుముల రేణుక,చింతమడక కళ్యాణ్,చొప్పరి భూమయ్య,గొడుగు విట్టల్,గూడెల్లి స్వప్న,జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం,ప్రధాన కార్యదర్శి నరేష్,ఎలవేణి రమేష్,కంకటి ప్రభాకర్, కనుకయ్య,బాలరాజు,కొమ్ముల నరసింహం,రాజశేఖర్,పర్శరాములు, నాగరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## చుంచుబందం తండలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

-200 లీటర్ల బెల్లంపానకం ధ్వసం

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28



.బయ్యారం మండలం కోయగూడెం గ్రామపం చాయతీ చుంచుబందం తండలో గుడుంబా స్థావ రంపై పోలీసులు బుధ వారం దాడి చేశారు.గార్ల బయ్యారం సీఐ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.గుడుంబా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు కార్మిక నియమావళులు రద్దుకు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

గోదావరిఖని ,ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక నియమావళులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు పిలుపునిచ్చారు.ఈ మేరకు గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసులను డీజీఎం పర్సనల్ ఎం.రవీందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏప్రిల్ నుంచి నాలుగు కార్మిక నియమావళులను అమలు చేయాలని నిర్ణయించిందని, ఇది కార్మిక వ్యతిరేక చర్య అని తీవ్రంగా విమర్శించారు.కార్మిక చట్టాలను మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం ఈ విధానాలను మరింత వేగంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని అమలు చేయడమే లక్ష ్యంగా ముందుకు వెళ్తోందన్నారు.పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పనివేళలను పది గంటలకు పెంచే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. ఈ పరిస్థితుల్లో సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. లేదంటే భవిష్యత్తులో మరింత కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను విఫలం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, దీనిని తిప్పికొట్టాలంటే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో కార్మికులతో పాటు రైతులు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న, గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.నరేష్, రామగుండం ప్రాంత అధ్యక్షుడు బి.అశోక్‌తో పాటు ఈదునూరి రామకృష్ణ, జీ.మల్లేశం, చింతల శేఖర్, ఎస్.ప్రసాద్, ఐ.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## థాయిలాండ్ లో గోల్డ్ మోడల్ సాధించిన ఇన్నోవేటర్ కు సన్మానం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



థాయిలాండ్ లో గోల్డ్ మోడల్ సాధించిన కోడిముంజ ప్రవీణ్ కుమార్ ను తంగళ్ళపల్లి మండలం చిన్నలిగాపూర్ సర్పంచ్ శ్యాగ విజయ దేవేందర్, పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ మేరకు మల్బరి షూట్ హార్వెస్టర్ ను రూపొందించిన ప్రవీణ్ కుమార్ కు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ మిషన్ మల్బరి కొమ్మలను కత్తిరించడంతో పాటు ఒకేసారి వాటిని కట్టలుగా కడుతుంది అని అన్నారు.ఇన్నోట్వర్ తయారు చేసిన విధానం చాల బాగుందని రైతులకు ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.ఈ సన్మానం కార్యక్రమం లో సర్పంచ్ శ్యాగ విజయ దేవేందర్,ఉపసర్పంచ్ జక్కుల రవి,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,వార్డు సభ్యులు చిరంజీవి,శంకర్, స్వామి,స్రవంతి తిరుపతి,భాగ్య భూమయ్య,రవళి తిరుపతి,అనూష ఎల్లం,అంజలి, బాల లక్ష్మి,రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ క్యాంపులో అన్ని సౌకార్యాలు మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

*కరీంనగర్ బిజినెస్,ప్రభాతవార్త :*

కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరలివెళ్తున్న భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యాంపులో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు తెలిపారు. కరీంనగర్



రీజియన్ లో ఆరు ఆపరేటింగ్ పాయింట్ ల నుండి ప్రత్యేక బస్సులు వెళ్తున్నాయని, ఈ బస్సులలో మహాలక్షి ్మ పథకము వర్తిస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులు గద్దెలకు దగ్గరగా వెళతాయని తెలిపారు.సురక్షి తమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని కోరారు. 24 గంటలు నడిచే ఈ క్యాంపులో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు మొదలగు అన్ని సౌకర్యాలు భక్తులకు కల్పించబడినాయని అన్నారు. చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలు నివారించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యములో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా క్యూఆర్ కోడ్ కేటాయిస్తున్నామన్నారు.

# శభాష్ పోలీసున్యాయవాదిని కాపాడిన పోలీసులు

*కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త*

కరీంనగర్ జిల్లా కోర్టులో ఆర్.కనకయ్య అనే అడ్వకేట్ విధి నిర్వహణలో ఉండగా హఠాత్తుగా "తక్కువ బీపీ" తో పడిపోగా వెంటనే అక్కడ ఉన్న



పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఎం.డీ మోయిజ్,స్వామిదాస్ లు న్యాయవాది కనకయ్యను హుటాహుటిన ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు.సరైన సమయంలో అత్యవసరంగా ఆసుపత్రికి తరలించగా వెను వెంటనే డాక్టర్లు చికిత్స అందించడంతో అడ్వకేట్ కనకయ్య ప్రాణ పాయం నుండి బయటపడ్డాడు. అనంతరం లాయర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.అపస్మారక స్థితి లోకి వెళ్లికనుకయ్యను సరియైన సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందేలా కృషి చేసిన పోలీస్ హెడ్ కానిస్టేబులు మోయిజ్,స్వామి దాసులను కోర్టు సిబ్బంది,లాయర్ కుటుంబ సభ్యులు అభినందించారు.

# మోడల్ స్కూల్లో బోధన ఖాళీలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్లో 6 నుండి 8వ తరగతి వరకు సాంఘిక శాస్త్రము ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు (గంటల ప్రాతిపదికన) హెచ్ బి టి ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బుధవారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు. వీరు మాట్లాడుతూబి ఏ/ బీ.కామ్, బీఎడ్ టెట్ క్వాలిఫై అయిన వారు మాత్రమే అర్హులని, ఈనెల 29 నుండి 31వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఫిబ్రవరి 2వ తేదీన డెమో ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# హుజురాబాద్ లో 15 నామినేషన్లు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగే రెండవ సాధారణ ఎన్నికల్లో మొదటి రోజు 15 నామినేషన్లు అభ్యర్థులు దాఖలు చేసినట్లు కమిషనర్ మునబ్ అహ్మద్ తెలిపారు. బుధవారం 6,7,13,14,18,22, 24,26,29,30 వార్డులో ఒక్కొక్క నామినేషన్, 9,15 వార్డుల్లో రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా వీడ్కోలు సంబరాలు

*కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం మరియు నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేయాలని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ప్రసాద్



రావు అన్నారు. బుధవారం కరీంనగర్ లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ సి.బి.ఎస్ .సి పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము స్థవన్ అనే పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచుకోవాలో తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏం.శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించగా, వీడ్కోలు కార్యక్రమము ఆధ్యంతము ఆనందభరితంగా, ఉల్లాసంగా కొనసాగింది. కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వినోద్ రావు,రాకేష్, అనూకర్ రావు,వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపల్ ఏం. శ్రీకర్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పొట్ట కొట్టేందుకు ప్రధాని మోడీ కుట్ర

## కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్

*మానకొండూర్: ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదల పొట్ట కొట్టేందుకు కుట్ర చేస్తుందని కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో"ఎంజిఎన్ఆర్ఈజిఎ బచావో సంగ్రామ్" కార్యక్రమం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీల కష్టమేం టో తమకు తెలుసన్నారు. పేద ప్రజల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి ధనికులకు అండగా నిలుస్తూ, పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం అంటే దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహాత్మ గాంధీని అవమానించినట్లే అని ఆరోపించారు. 2005 సంవత్సరంలో ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పై తీర్మానాలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో నిత్యవసర ధరలను పెంచి పేద ప్రజల పొట్ట కొడుతుందన్నారు. జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో, రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అనుకున్న స్థాయిలో జనం హాజరు కాకపోవడంతో నేతలు కొంత అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. మాజీ ఎంపి హన్మంత రావు,రాష్ట్ర నేతలు ఈరవత్రి అనిల్,నమిండ్ల శ్రీనివాస్,ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,కోడూరి సత్యనారాయణ గౌడ్,కర్ర సత్యప్రసన్న రెడ్డి,ముంజంపల్లి సర్పంచ్ నందగిరి కనకలక్షి ్మరవీంద్రా చారి,మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఉపాధి హామీ కూలీలు,మహిళలు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా సమ్మక్క - సారలమ్మ జాతర నిర్వహించుకోవాలి

## -- వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత

*కమలాపూర్, ప్రభాత వార్త:*

సమ్మక్క - సారలమ్మ జాతరలో మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డిసిపి ధారా కవిత ప్రజలకు సూచించారు. కమలాపూర్, కన్నూర్, మర్రిపల్లిగూడెం, మాదన్నపేట గ్రామాలలో జరుగు సమ్మక్క - సారలమ్మ జాతర లో పోలీసు వారు ప్రజలు



పాటించవలసిన విషయాలను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ఆయా గ్రామాలలోని సమ్మక్క - సారలమ్మ జాతర జరుగు స్థలాలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో ముఖ్యంగా కన్నూర్ గ్రామంలో జరుగు సమ్మక్క - సారలమ్మ జాతరకు జమ్మికుంట వైపు నుండి వచ్చు గ్రామాలు అయిన మడిపల్లి, మల్యాల, సిరిసేడు, కనగర్తి, లక్మాజిపల్లి, రామన్నపల్లి, గుండేడు మీదుగా వచ్చు భక్తులు, ఇతర గ్రామాల నుండి వచ్చు భక్తులు ఎవరైనా కన్నూరు గ్రామం వద్దగల కమాన్ వద్ద నుండి ప్రవేశించి దర్శనం అనంతరము కొత్తపల్లి గ్రామం వైపుగా బయటకి వెళ్లవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జాతర కమిటీ పాలకవర్గం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో కమలాపూర్ సిఐ నవీన్, ఎస్ఐ లు మధు, దిలీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సారలమ్మ గద్దెకు వీణవంకలో పోలీస్ బందోబస్తు

## -- హాజరైన సిపి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో



సారలమ్మ గద్దెకు రాగా, వీణవంక మండలం కేంద్రములో మాత్రం భారీ పోలీస్ బందోబస్తు నడుమ బుధవారం రాత్రి సారలమ్మ గద్దెకు చేరుకుంది. ఆయా గ్రామ శివారు ప్రాంతాల నుండి కోయ పూజారుల పూనకాలతో డప్పుచప్పుళ్లు, నృత్యాలతో ఆయా జాతర కమిటి ల చైర్మన్లు పాడి రామకృష్ణ రెడ్డి, పాడి ఉదయ్ నందన్ రెడ్డి, కర్ర హరిన్ రెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి, బొంగోని రాజయ్యలతో పాటు కమిటి సభ్యులు ఆయా గ్రామాలవాసులతో భారీ ఊరేగింపుగా సారలమ్మను గద్దెకు తీసుకొచ్చారు. కాగా వీణవంక మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు జరిగింది. కాగా జిల్లా సిపి గౌస్ ఆలం సైతం హాజరై సారలమ్మను ఊరేగింపు తీసుకెళ్లే పరిస్థిని పరిశీలించి, వీణవంక జాతర నిర్వాహకుడు ఉదయానందన్ రెడ్డిని పరిస్థితి పై అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రమ్యకృష్ణ, అనిల్, గజ్జెల మొగులయ్యతో పాటు పార్టీలాకతీతంగా నేతలు పాల్గొన్నారు.

